



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 150 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 19 జూన్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 150 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 19 WEDNESDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


## '0.001% నిర్లక్ష్యం ఉన్నా'.. నీట్ వివాదంపై 'సుప్రీం' సీరియస్

దిల్లీ: వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ, అవకతవకలు జరిగాయంటూ వస్తోన్న వార్తలతో దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్నా యి. ఈక్రమంలో వీటిని నిర్వహిస్తోన్న జాతీయ పరీక్ష మండలి పై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా మండిపడింది. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా.. దాన్ని సకాలంలో పరిష్కరిం చాలని స్పష్టం చేసింది. "పరీక్ష నిర్వహిస్తున్న సంస్థగా.. న్యాయంగా వ్యవహరించాలి. ఏదైనా తప్పిదం జరిగితే.. తప్పు జరిగిందని అంగీకరించాలి. ఈ చర్యలు తీసుకోనున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుంది" అని ఎన్టీఏకు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులు పడే శ్రమను మరిచిపోకూడదని తెలిపింది. వ్యవస్థను మోసం చేసే వ్యక్తి వైద్యుడైతే.. సమాజానికి ఎంత హానికరమో ఆలోచించాలని వ్యాఖ్యానించింది. ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. ఎన్టీఏ నుంచి సకాలంలో చర్యలు ఆశిస్తున్నామన్న ధర్మాసనం.. తదుపరి విచారణను జులై 8న



చేపడతామని తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. నీట్-యూజీ (2024) పరీక్ష పవిత్రతకు విఘాతం కలిగిందని వ్యాఖ్యానించింది. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్టీఏపైనే ఉందని తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీ, ఇతరత్రా అక్రమాలు జరిగినందున ఈ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లకు సమాధానం ఇవ్వాలని కేంద్రం, ఎన్టీఏలను ఆదేశించింది. అయితే, ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్ ప్రక్రియను నిలిపివేసేందుకు మాత్రం నిరాకరించిన సంగతి తెలిసిందే.

## నీట్ వివాదంపై ప్రధాని మౌనంగా ఎందుకున్నారు?

దిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీ పై మంగళవారం విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షపై విద్యార్థులు, విపక్షాలు ధర్నాలు చేస్తున్నా ప్రధాని ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. నీట్ పరీక్ష విషయంలో మౌనం వహిస్తున్న ప్రధానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తమ గళాన్ని వినిపిస్తుందన్నారు. పరీక్ష పేపర్ లీక్ లకు వ్యతిరేకంగా బలమైన విధానాల రూపకల్పనకు పార్లమెంటు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భాజపాం ఆ కూటమి పాలిత రాష్ట్రాలైన బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులు పరీక్షలో అవినీతి జరిగిందని రుజువు చేస్తున్నాయని చెప్పారు. నీట్ పరీక్షలో 24లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు తారుమారు అయినా మోదీ ఏమీ పట్టనట్లుగా ఎప్పటిలాగే మౌనం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా పాలిత రాష్ట్రాలు పేపర్ లీక్‌కు కేంద్రంగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్న



అంశాన్ని గుర్తు చేశారు. 2024 నీట్(పరీక్ష నిర్వహణలో ఎవరైనా 0.001 శాతం నిర్లక్ష్యం వహించినా క్షుణ్ణంగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది. ఎన్టీఏ ఆల్ ఇండియా ప్రీ-మెడికల్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది. మే 5న జరిగిన పరీక్షలో విద్యార్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులతో సహా ఫిర్యాదుదారులు లేవనెత్తిన రెండు వేర్వేరు పిటిషన్లను ధర్మాసనం విచారించింది.

## డిప్యూటీ సీఎం పవన్‌కు అమరావతిలో ఘనస్వాగతం



అమరావతి: ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ విజయవాడకు చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆయనకు గన్నవరం ఎయిర్‌పోర్టులో జనసేన నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో మంగళగిరి పార్టీ కార్యాలయానికి బయల్దేరారు. పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొదటిసారి సచివాలయానికి వెళ్తున్నారు. రెండో బ్లాక్‌లోని తన ఛాంబర్‌ను పరిశీలించనున్నారు. మంత్రిగా బుధవారం ఆయన తన ఛాంబర్‌లో బాధ్యతలు తీసుకోనున్నారు. సచివాలయంలో తన ఛాంబర్‌ను పరిశీలించిన అనంతరం సీఎం చంద్రబాబును ఆయన మర్యాదపూర్వకంగా కలిసే అవకాశం ఉందని సమాచారం. పవన్ కల్యాణ్‌కు సోమవారం ఛాంబర్ కేటాయించారు. రెండో బ్లాక్‌లోని మొదటి అంతస్తులో 212 గదిని కేటాయించడం జరిగింది.

ఇక చంద్రబాబు మంత్రివర్గంలో పవన్ కల్యాణ్‌కు డిప్యూటీ సీఎం పదవితో పాటు పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను కేటాయించిన విషయం విదితమే.

**డిప్యూటీ సీఎం క్యాంపు ఆఫీసుకు విశాల ప్రాంగణం**

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ క్యాంప్ కార్యాలయంగా ఇరిగేషన్ గెస్ట్‌హౌస్ ను ప్రభుత్వం కేటాయించింది. విజయవాడలోని సూర్యారావుపేటలో ఉన్న ఇరిగేషన్ గెస్ట్‌హౌసను గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో దేవినేని ఉమా జలవనరుల మంత్రిగా ఉన్నప్పుడు విశాలంగా నిర్మించారు. తర్వాత గత ప్రభుత్వ ంలో మంత్రి బొత్స సత్యనారాయణకు ఈ అతిధి గృహాన్ని కేటా యించారు. అలాగే,

### పవన్ కళ్యాణ్ క్యాంప్ కార్యాలయం ఇరిగేషన్ అతిథి గృహం

సచివాలయంలో గ తంలో పంచా య తీరాజ్, గ్రామీణా భివృద్ధిశాఖ మంత్రి పేషీ ఐదో బ్లాక్‌లో ఉండేది. ఇప్పుడు పవన్‌తో పాటు జనసేన మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు కూడా రెండో బ్లాక్‌లో మొదటి అంతస్తులో కేటాయించారు. ఇప్పటికే ఈ బ్లాక్ గ్రౌండ్‌ఫ్లోర్‌లో పేషీని మంత్రి నారాయణకు అప్పగించారు. సీఎం పేషీ ఒకటో బ్లాక్ వద్ద ఉండటంతో, పవన్ పేషీలు రెండోబ్లాక్‌లో ఉంటే అందుబాటులో ఉంటుందని ఆ మేరకు కేటాయింపులు చేసినట్లు తెలుస్తోంది.



**విజయవాడలో క్యాంపు కార్యాలయం.. పరిశీలించిన పవన్**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోసం విజయవాడలో క్యాంపు కార్యాలయం సిద్ధమవుతోంది. మంగళవారం ఆయన పరిశీలించి అంగీకారం తెలిపారు. ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయన.. నేరుగా విజయవాడలోని జలవనరులశాఖ అతిథిగృహం వద్దకు వెళ్లారు. డిప్యూటీ సీఎంకు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆ తర్వాత పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి ఆ భవనాన్ని పవన్ పరిశీలించారు. పైఅంతస్తులో నివాసం.. కింది అంతస్తులో కార్యాలయం ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. పక్కనే సమావేశమందిరం అందుబాటులో ఉండటంతో ఈ భవనంలో ఉండేందుకు పవన్ అంగీకరించినట్లు సమాచారం. అధికారులకు ఆయన కొన్ని మార్పులు సూచించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయానికి బయల్దేరి వెళ్లారు. మధ్యాహ్నం సచివాలయంలో తన పేషీని పవన్ పరిశీలించనున్నారు. మరోవైపు ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు అమరావతి ప్రాంత రైతులు సిద్ధమయ్యారు.

## ఈనెల 21 నుంచే ఏపీ అసెంబ్లీ సమావేశాలు




అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాల తేదీల్లో మార్పు జరిగింది. ఈనెల 21 నుంచే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత ఈనెల 24 నుంచి జరుగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తాజాగా 21, 22 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశాల్లో సభ్యుల ప్రమాణస్వీకారం, శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరగనుంది. శాసనసభ స్పీకర్‌గా ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడికి అవకాశం ఇవ్వాలని తెదేపా అధిష్ఠానం నిర్ణయించింది. ఉపసభాపతి, చీఫ్‌విప్‌పై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఎన్నికైన వారిలో సీనియారిటీపరంగా అయ్యన్నపాత్రుడు ముందుంటారు. ఆయన స్పీకర్‌గా ఎన్నిక కానున్న నేపథ్యంలో మరో సీనియర్ సభ్యుడైన బుచ్చయ్య చౌదరి ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించే అవకాశం ఉంది.

**ఏపీలో రెండు ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నికలకు షెడ్యూల్**

ఏపీలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 25న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు జులై 2 తుది గడువు కాగా..ఉపసంహరణకు ఆ నెల 5 వరకు గడువు ఉంది. జులై 12న పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఇటీవల సి. రామచంద్రయ్య, షేక్ ఇక్బాల్‌పై మండలి ఛైర్మన్ అనర్హత వేటు వేసిన నేపథ్యంలో ఈ రెండు స్థానాలకు ఉప ఎన్నిక జరగనుంది.

## నిజం గెలవాలి పర్యటనలో ప్రజల బాధలు చూశా.. ఇప్పుడు సంతోషం చూస్తున్నా

అమరావతి: నిజం గెలవాలి పర్యటనలో తాను ప్రజల బాధలు చూశానని, ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజలు తామే గెలిచామన్న సంతోషాన్ని చూశానని నారా భువనేశ్వరి తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి అన్నీ మంచిరోజులే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కౌరవ సభ స్థానంలో కొలువుదీరనున్న గౌరవ సభ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చుతుందని స్పష్టం చేశారు. నేడు రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా మట్లాడుతూ.. తమ అభిప్రాయాలు చెప్పగలుగుతున్నారన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాలను నిర్భయంగా ప్రస్తావిస్తూ.. తాము పడిన క్షోభపై గళం విప్పుతున్నారని తెలిపారు. మహిళలు తమ రక్షణపై, తల్లులు తమ బిడ్డల భవిష్యత్తుపై ధైర్యంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రజల ఆశలు మళ్లీ చిగురిస్తుండటం తమ మనసుకు సంతోషాన్నిస్తోందని వెల్లడించారు. చంద్రబాబు పాలనలో అమరావతి రాజధానిగా మళ్లీ గర్వంగా నిలబడుతుందని, రాజధాని రైతుల పోరాటాలు ఫలించి వారి జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయన్నారు. చంద్రబాబు దీక్ష, పట్టుదలతో జీవనాడి పోలవరం సవాళ్లను, విధ్వంసాన్ని అధిగమించి ముందడుగు



వేస్తుందని తేల్చి చెప్పారు. 5 కోట్ల రాష్ట్ర ప్రజల భాగస్వామ్యంతో ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతానికి మంచి చేయాలనే చంద్రబాబు సంకల్పం నేరవేరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు గౌరవం దక్కుతుందని స్పష్టం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని వెల్లడించారు. చంద్రబాబు.. పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వెళ్లిన ఫొటోలను భువనేశ్వరి ట్వీట్ చేశారు.

## కష్టాలు వింటూ...కన్నీళ్లు తుడుస్తూ...!

### మీ వెంట నేనున్నానంటూ "ప్రజాదర్బార్" లో లోకేష్ భరోసా

మంగళగిరి: మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ కష్టాల్లో ప్రజలకు స్వాంతన కలిగిస్తోంది. ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రజలు ఎటువంటి ఆంక్షలు లేకుండా నేరుగా ఉండవల్లి నివాసానికి చేరుకుని యువనేతకు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. ప్రజలు చెబుతున్న సమస్యలను సావధానంగా వింటున్న యువనేత లోకేష్ వారందరికీ మనోధైర్యాన్నిస్తూ మీకు అండగా నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఆయాశాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివసించే ఉండవల్లి నివాసంలోనే లోకేష్ ఉంటున్నారు. సాధారణంగా సిఎం నివాసం వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఉంటుంది. గతంలో జగన్ నివాసం వద్ద అయితే దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డునే బ్లాక్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే చంద్రబాబు నివాసం వద్ద ప్రజలకు ఎటువంటి ఆంక్షలు లేవు. వందలమంది ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు ఉండవల్లి నివాసానికి విచ్చేసినప్పటికీ ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి లోకేష్ ప్రతిఒక్కరినీ కలుసుకుని వారి సమస్యలు వింటున్నారు. మంగళగిరి ప్రజల కోసం తమ



ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని ఎన్నికల సమయంలో చెప్పిన మాటను ప్రజాదర్బార్ ద్వారా నిరూపిస్తున్నారు. మంగళవారం ఉదయం కూడా పెద్దసంఖ్యలో ప్రజలు లోకేష్ ను కలుసుకుని తమ సమస్యలు చెప్పుకున్నారు. మంగళగిరికి చెందిన 70 ఏళ్ల గుండూరు వెంకట సుబ్బమ్మ తనకు పెన్షన్ వితంతు మంజూరు చేయించి ఆదుకోవాలని లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి సుందరయ్య నగర్ కు చెందిన బి.దుర్గా ప్రసాద్ తమకు ఇంటిపట్టా ఇప్పించడంతో పాటు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మంగళగిరి 19వ వార్డుకు చెందిన చిల్లపల్లి వీరమ్మ తల్లిలేని తన మనవడి చదువుకు ఆర్థికసాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలగించిన ఒంటరి మహిళ పెన్షన్ ను పునరుద్ధరించాలని మంగళగిరి 12వ వార్డుకు చెందిన టి.జయమణి కోరారు. చేనేత కార్మికురాలైన తనకు ఇంటి స్థలం మంజూరుచేయించి ఆదుకోవాలని మంగళగిరి కొప్పురావుకాలనీకి చెందిన గంజి లత నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మీ-సేవ వ్యవస్థపై ఆధారపడిన వారికి తగిన న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ మీ-సేవ సంస్థ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో నిరసన సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులపై నమోదు చేసిన 1600 కేసులను రద్దు చేయాలని ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసిషయేన్ ప్రతినిధులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయుష్మాన్ హెల్త్ క్లినిక్‌లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయడంతో పాటు, 23శాతం వేతన సవరణ, 9 నెలల జీతాల పెండింగ్ వంటి సమస్యలను పరిష్కరించాలని ఏపీఎంసీఏ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. బీటెక్ చదివిన తన కుమారుడికి ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన వి.దుర్గామల్లేశ్వరి కోరారు. ఆయా సమస్యలను విన్న నారా లోకేష్.. సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.



# అనాధ బిడ్డలకు అన్యాయం చేస్తే సహించను !!

- గతంలో కేటాయించిన భవనాన్నే అనాధ పిల్లల ఆశ్రమానికి అప్పగించండి
- ఏఎంసి అధికారులతో చర్చించి ఆదేశించిన ఎమ్మెల్యే షాజహాన్ భాష

రాయల్ జోర్నలిజం (మదనపల్లి) జూన్ 18 : మదనపల్లి మండలం పోతబోలు పంచాయతీ సానిటోరియంలోని ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ ఆధ్వర్యంలో ఉన్నటువంటి టిఆర్సిఆర్ బిల్డింగును గతంలో ఆదాము చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ అనాధ పిల్లల ఆశ్రమానికి ఇచ్చారు. అయితే ఎన్నికల నేపథ్యంలో ఆ టీఆర్సీఆర్ బిల్డింగ్ ను పోలింగ్ కొరకు తాలూకా సీఐ మమ్మల్ని తాత్కాలికంగా ఖాళీ చేయమనండంతో బిల్డింగ్ తాళాలు సీఐకి ఇచ్చిన తర్వాత స్థానికంగా ఉన్న అన్నిస్ మోసెస్ అనే వ్యక్తిఆసరాగా తీసుకొని అదే టీఆర్సీఆర్ బిల్డింగ్ లో ఉన్న ఉన్న వస్తువులను సదరు వ్యక్తి దౌర్జన్యంగా బయట పడేయడంతో ఉన్నఫలంగా అనాధ ఆశ్రమాన్ని నడుపుతున్న ఆదాము చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ చంటి బిడ్డలతో పక్కనే ఉన్న పాడుబడ్డ భవనంలో ఉంటూ పోలింగ్ తర్వాత మేము భవనంలోకి వెళ్తే రౌడీ గుండాలతో మాపై దాడిచేయగా తమకు న్యాయం చేయాలని మదనపల్లి డి.ఎస్.పి, తాలూకా సిఐకి విన్నవించుకున్నప్పటికీ వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో గౌరవ కోర్టును సంప్రదించి స్టేటస్కో తీసుకొని తిరిగి పోలీసులకు చూపించి న్యాయం చేయాలని వేడుకున్నా ఖాకీలలో కనికరం కానరాలేదు.



గతంలో ఎమ్మెల్యే నవాజ్ భాష దృష్టికి సైతం ఈ సమస్య తీసుకొని వెళ్లారు. ఎమ్మెల్యే సైతం స్థానిక వైసీపీ నేతకేమద్దతుగా నిలవడంతో అతను సుమారు 80 మంది రౌడీమూకలతో అల్లర్లు సృష్టించి పిల్లలను సైతం భయభ్రాంతులకు గురి చేశారు. పెద్ద ఎత్తున కర్రలు రాళ్లతో రావడంతో మరొకసారి పోలీసుల దృష్టికి సైతం తీసుకుని వెళ్లడంతో అధికార పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధుల అండతో పోలీసులు సైతం మిన్నకుండి పోయారు. చేసేదిలేక కొత్త ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన షాజహాన్ భాష గారి దృష్టికి మా సమస్యను తీసుకుని వెళ్లడంతో మా అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే షాజహాన్ భాషా సోమవారం రాత్రి సానిటోరియంలోని మేము ఆశ్రయం పొందుతున్న పాత భవనాన్ని చూడ్డానికి రావడంతో అప్పటివరకు వెలుగుతున్న వీధి దీపాలు బిల్డింగు విద్యుత్ సరఫరాను ఒక్కసారిగా సదరు అన్నిస్ మోసెస్ అనే వ్యక్తి నిలిపేసాడు. చీకట్లోనే ఎమ్మెల్యే షాజహాన్ భాషా తాముంటున్న పాడుగడ్డ భవనాన్ని చూసి చలించిపోయాడు. వెంటనే ఏఎంసి డైరెక్టర్ ను పిలిచి గతంలో వీరు ఉంటున్న భవనానికి చేసినటువంటి అగ్రిమెంట్ చూపించి అగ్రిమెంట్ అనేది వ్యక్తి ఇచ్చేది కాదు ఒక సంస్థ తరపున ఇచ్చేదని గతంలో వీరికి ఇచ్చిన అగ్రిమెంట్ ని ప్రాతిపదికన తీసుకొని మూడు రోజుల్లో వీరికి న్యాయం చేయాలని ఆదేశించారు. మళ్లీ మూడు రోజుల్లో తాను ఇక్కడికేపర్యటనకు వస్తానని ఆలోపు ఆదాము చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ వారిని టిఆర్సిఆర్ బిల్డింగ్ లోకి ఏర్పాటు చేసే విధంగా చూడాలని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యతనివ్వండి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 18 : బడి ఈడుకలిగిన విద్యార్థులందరినీ సర్కార్ పాఠశాలలోనే చేర్పించాలని, ప్రభుత్వం అందిస్తున్న అమ్మకు వందనం, స్టూడెంట్స్ కిట్స్, ఏం డి ఎం, పి ఎం పోషణను, నాణ్యమైన విద్యను అర్హత గల ఉపాధ్యాయుల నుండి పొందాలని దరివాద కొత్తపాలెం మున్సిపల్ యు పి స్కూల్ నందు ప్రభుత్వ కార్యక్రమం నేను బడికి పోతా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల మండల విద్యాశాఖ అధికారి ఎస్. నిరంజన్ పాల్గొని ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు యామినేని నాగార్జున రావు రచించిన నేను బడికి పోతా పాట యొక్క ప్రతిని మంగళవారం విడుదల చేసి ఆవిష్కరించారు. బడి ఈడు పిల్లలు అందరికీ బడిలో చేర్పించాలంటూ అర్థమయ్యే రీతిలో రచించిన ఈ పాట విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయుడు నాగవర్ధనరావును అభినందించారు. కార్యక్రమంలో సి ఆర్ పి లు : అనిల్, జాన్ వెస్లీ, రవి కిరణ్, నాగరాజు, శ్రీదేవి, ఇందిరా, లలిత, పద్మజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలందించే విధంగా జిల్లా శాఖ అధికారులు దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూన్ 18 : ప్రభుత్వ శాఖలలో ప్రజలకు అందించే రోజువారి సేవలను విస్తృతం చేయడం పై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఆర్డీవోలు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో... గ్రామ వార్డు సచివాలయ సేవలు, ఈ సర్వీస్ పెండింగ్ పేమెంట్స్, ఎన్ఆర్ఈజీఎస్, త్రాగునీరు మరియు జల్జీవన్ మిషన్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, రెవిన్యూ సర్వీసులు, భూ సేకరణ, సివిల్ సప్లై తదితర అంశాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఎలాంటి పెద్ద సంఘటనలు జరగకుండా అందరూ కష్టపడి పనిచేసి సాధారణ ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేశారు. అందుకు అందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఆయా నియోజకవర్గాలలో ఇంకా ఎక్కడైనా టిఎడిఎ మరియు ఎన్నికలలో చేసిన పనులకు సంబంధించిన చెల్లింపులు పెండింగులో ఉంటే వాటన్నింటినీ వెంటనే బిల్లులు చెల్లించాలని తెలియజేశారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే మంజూరు చేసి ఉన్నామని పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి గారు ఐదు ఫైల్స్ పై ప్రాధాన్యతగా పెంపకం చేశారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించారని వీటన్నిటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో గతంలో ఎక్కడైతే అన్నా క్యాంటీన్లో ఉన్నాయో వాటి పరిస్థితిపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ లు క్షేత్రస్థాయిలో పరిశీలించి వంద రోజులు లోపల పనులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలు తెరిచారు అవసరమైన వారికి సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉంటుందని గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న సేవలకు పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని సూచించారు. అలాగే హౌస్ హోల్డ్ మ్యాపింగ్ అంశంలో ఇప్పటివరకు ఎన్ని మ్యాపింగ్ చేశారు ఇంకా చేయవలసినవి ఎన్ని పెండింగ్ ఉండడానికి గల కారణాలపై తదితరాలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఆధార్ సర్వీసలను కూడా పెంచాలన్నారు. జిల్లాలో అవసర మైనా కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులను తప్పనిసరిగా కల్పించాలి. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే కె.వి పల్లి, పీలేరు, వాయల్పాడు మదనపల్లి, నిమ్మనపల్లి, తంబళ్ళపల్లి, గాలివీడు తదితర కొన్ని మండలాలలో ప్రగతి చాలా తక్కువగా ఉంది. అన్ని మండలాలలో ఎంపీడీవోలు ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాలను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో సందర్శించి లేబర్ బడ్జెట్ జనరేషన్ ను మెరుగు పరచాలని సూచించారు. ఉపాధి హామీలు ఉద్యానవన పనులకు పనులను పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి దాదాపు 15 ,20 రోజులనుంచి వర్షం వస్తున్నందున ఇదే సరైన సమయం హార్టికల్చర్ ప్లాంటేషన్ కొరకు మండల స్థాయిలో తీర్మానాలు చేసి పనులకు సంబంధించి మంజూరు ఉత్తర్వులు పొందాలన్నారు. జిల్లాలో గ్రామ నీటి సరఫరా శాఖ ద్వారా జల్జీవన్ మిషన్ కింద గుర్తించిన అవసరమైన పనులకు వెంటనే ప్రారంభించాలన్నారు. మండల స్థాయిలో జల్జీవన్ మిషన్ పనులకు సంబంధించిన డెటాను సిద్ధంగా ఉంచుకోవాలి. ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు క్షేత్రస్థాయిలో జల్ జీవన్ మిషన్ ద్వారా చేపట్టాల్సిన నీటి సంరక్షణ చర్యలను విస్తృతం చేయాలన్నారు. స్పందన కార్యక్రమాన్ని ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థగా మార్చినందున... ఆన్లైన్ పోర్టల్ లో ఇప్పటికే నమోదైన ప్రజల సమస్యల దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కార్యా చర్యలను తీసుకోవాలి. రెవిన్యూ అంశాలకు సంబంధించి మ్యూటేషన్స్, వాటీ కరెక్షన్స్ వారి ట్రాన్సాక్షన్స్ అంశాలలో క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి పారదర్శకంగా ఎలాంటి ఫిర్యాదులు అభియోగాలు లేకుండా పరిష్కరించాలని తహసిల్దార్లు ,డిఆర్ఓ లను సూచించారు. వెబ్ ల్యాండ్ లో... ల్యాండ్ కన్వర్షేషన్ అంశాలపై దృష్టి పెట్టాలని. అలాగే వివిధ పథకాల అభివృద్ధి కు సంబంధించినా భూసేకరణలో ఏ ఏ ప్రాజెక్టులు ఉన్నాయి. ఇప్పటివరకు సాధించిన ప్రగతి ఇంకనూ సాధించాల్సిన లక్ష్యం, కోర్టు కేసుల పెండింగ్ తదితరాలలో క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నూతన ప్రభుత్వం ఏర్పడినందున ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శాల మేరకు ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ విషయాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలోపలు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ సత్యనారాయణ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తాసిల్దార్లు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటనను విజయవంతం చేయండి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 18 : ఏపీ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బాపట్ల జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. గవర్నర్ పర్యటనపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం 56వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ పాల్గొంటారని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిల్లాలోకి ప్రవేశించినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. పటిష్టమైన భద్రత కల్పించాలని ఆయన సూచించారు. గవర్నర్ పర్యటనలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. అత్యవసరమైన వైద్య సేవలకు వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గవర్నర్ పర్యటనలో కాన్వాయ్ వాహనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగే కార్యక్రమాలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెనకచెర్ల డ్యామ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

రాయల్ జర్నలిజం ( శింగనమల ) జూన్ 18 : శింగనమల నియోజకవర్గము: గార్లదిన్నె మండలంలోని పెనకచెర్ల డ్యాం ను శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో డ్యాం కు సంబంధించిన 1,2, 13,14 రేడియల్ గేట్లు దెబ్బతిన్నాయి. గేట్లకు సంబంధించిన విద్యుత్ సరఫరా లేదు. జనరేటరు ఏర్పాటు చేశారు,ఇది కూడా మరమ్మతులు కు గురైంది. అంతేకాకుండా నార్త్,సౌత్ కెనాల్ కాలువలకు సంబంధించిన గేట్లు ఎక్కడికక్కడ పని చేయకుండా చిలిమిపట్టి ఉన్నాయి. ఈ గేట్లు ద్వారా కాలువలకు నీటిని వదలడం జరుగుతుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే అధికారులు మిడ్ పెన్నారు పెనకచెర్ల డ్యామ్ కు సంబంధించి రూ. 5.3 కోట్లు అంచనా తో అధికారులు నివేదిక అందించిన కూడా వైసీపీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. వచ్చే వర్షా కాలం లోపు తక్షణ మరమ్మతులు కు వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధించిన అధికారులను ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ఆదేశించారు. పూర్తిగా పునరుద్ధరణ పనులు కొరకు సంబంధించిన మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి,పరిష్కరింప చేసేందుకు కృషి చేస్తానని శ్రావణి శ్రీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు



కేశవరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమణ రెడ్డి, ఎ. డబ్ల్యు.ఇ. సురేంద్ర, ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు అబ్బాయిలతో ప్రేమాయణం నడిపి కన్నతండ్రిని చంపిన కూతురు..



రాయల్ జర్నలిజం మదనపల్లి జూన్18

మదనపల్లెలో ఈ నెల 13న జరిగిన హత్య కేసు వివరాలను పోలీసులు వెల్లడించారు. ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న దొర స్వామి (62) ఆయన భార్య లత ఏడాదిన్నర కిందట అనారోగ్యంతో మృతి చెందగా తమ ఏకైక కుమార్తె హరితతో కలిసి సొంతింట్లో ఉంటున్నారు. కుమార్తె వివాహం కోసం దాచిన మొత్తాన్ని ఆమె బ్యాంకు ఖాతాలోనే వేశారు. తల్లి నగలను సైతం ఆమెకు అప్పగించారు. అయితే హరిత మదనపల్లెకు చెందిన రమేశ్ అనే యువకుడితో సన్నిహితంగా ఉంటూ అతనికి తన బంగారు నగలు ఇచ్చింది. అతను వాటిని తాకట్టు పెట్టి రూ. 11.40 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. సాయి కృష్ణ అనే మరో యువకుడికి రూ. 8 లక్షలు ఇచ్చింది. ఈ ఇద్దరే కాకుండా హరీష్ రెడ్డితోనూ సన్నిహితంగా ఉంటోంది. మొత్తానికి ముగ్గురు అబ్బాయిలతో ప్రేమాయణం నడుపిన హరితఈ విషయాలు తెలుసుకున్న దొరస్వామి మంచి సంబంధం చూసి ఆమెకు పెళ్లి చేయాలని. నిర్ణయించుకున్నారు. అందుకు హరిత నిరాకరించింది. ఈ విషయమై నెల రోజులుగా తండ్రి, కూతురు మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 13న క్షణికావేశానికి గురైన హరిత ఇంట్లోని చపాతీ కర్ర, పరీక్షలు రాసే అట్ట, తాళంకప్ప, కర్రతో విచక్షణా రహితంగా తండ్రి దొరస్వామి తలపై దాడి చేసి చంపేసింది.

# నేడు 56వ వార్షిక స్నాతకోత్సవం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 18 : నేడు 56వ వార్షిక స్నాతకోత్సవం నిర్వహిస్తున్నట్లుగా ఆచార్యా ఎన్.జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ తెలిపారు. మంగళవారం స్థానిక వ్యవసాయ కళాశాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ నేడు విశ్వవిద్యాలయంలో వార్షిక స్నాతకోత్సవం నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ మరియు డా. హిమాన్షు పాతక్ పాల్గొంటారని తెలిపారు. వీరి రచనలు, పరిశోధనలు దేశ విదేశాల్లో ఎంతో కీర్తి ని సాధించాయన్నారు. 1964 లో ఈ విశ్వవిద్యాలయం స్థాపించడం జరిగిందని ఆమె వివరించారు. అప్పటి నుండి ఆచార్యా ఎన్.జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం లో చదివిన కొన్ని వేల మంది విద్యార్థులు దేశ విదేశాల్లో ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించారన్నారు. చీడ పీడలు, ప్రకృతి వైపరీత్యాల సమయం లో రైతులకు అండగా నిలవడమే ఈ విశ్వవిద్యాలయం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ధాన్యం లో ఈ విశ్వ విద్యాలయం ఎంతో పేరు సాధించిందని తెలిపారు. చిన్న సన్నకారు రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు ఈ విశ్వవిద్యాలయం నుండి అందించడం జరుగుతుందన్నారు. ప్రతిభ కనబరచిన పీజీ లో వారికి 17 మందికి బంగారు పథకాలు, 4 యు. జి విద్యార్థులకు బంగారు పథకాలు అందించడం జరుగుతుందన్నారు.

# రామసముద్రంలో ఓ మోస్తారు వర్షం



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 17 : రామసముద్రం మండలంలో గత మూడు రోజులుగా రుతుపవనాలు ప్రభావంతో విస్తారంగా వర్షాలు కుదుస్తున్నాయి. టమోటా ధరలు ఉండడంతో టమోటా రైతులు ఆందోళన చెందుతున్నారు. పాడి రైతులు మాత్రం వర్షాలు బాగా పడుతుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మూగజీవాలకి గడ్డి బాగా దొరుకుతుందని ఆవులు గొర్రెలు మేకలు గేదెలకు మేత బాగా దొరుకుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉష్ణోగ్రతలు కూడా పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో ప్రజలు కాస్త ఉపశమనం పొందుతున్నారు. వర్షాలు ఇంకా బాగా పడితే కుంటలు చెరువులు నిండి బోరుబావిలో నీరు పుష్కలంగా వస్తే వరి పంటలకు బాగుంటుందని రైతుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# క్షయ వ్యాధి లేని సమాజం కొరకే పెద్దలకు బి.సి.జి టీకా

రాయల్ జర్నలిజం (గుర్రంకొండ) జూన్ 18 : క్షయ వ్యాధి లేని సమాజం కొరకే పెద్దలకు బి.సి.జి టీకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టినదని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ మరియు టి.బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు గుర్రంకొండ పి. హెచ్.సి.వైద్యులు డాక్టర్ రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రం లోని ఇందిరమ్మ కాలనీ, ఎస్.ఎల్.టి.బజార్ ,దర్గా స్ట్రీట్లలో ప్రజలకు పెద్దల బి.సి.జి.టీకా ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు మరియు బి.సి.జి.టీకాలు వేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇకపై ప్రతీ సోమ, గురువారాల్లో పెద్దలకు టి.బి.జబ్బు రాకుండా బి.సి.జి.టీకాలు ఆరోగ్య కేంద్రాల్లో వేస్తారని తెలిపారు.. 60సం పై బడిన వారు,షుగర్ వ్యాధి గ్రస్థులు,బీడీ,సిగరెట్ త్రాగువారు,టి.బీ.జబ్బు వచ్చి తగ్గిపోయి బాగైన వారు, టి.బి.రోగి



కాంటాక్ట్స్, ఎత్తుకు తగ్గ బరువు 18 కంటే తక్కువ ఉన్న వారు పై తెలిపిన ఆరు వర్గాలవారు బి.సి.జి.టీకా తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు.. అనంతరం బి.సి.జి. టీకాలు వేసుకున్న వారితో ర్యాలీ నిర్వహించారు.. ఈకార్యక్రమంలో సి.హెచ్.ఓ. సీతారామయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు నాగరాజు, ఎల్.హెచ్.పి. చందన, ఏ. ఎన్. ఎమ్ లు జయలక్ష్మి,, రెడ్డి వాని ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# జై ఆంధ్ర ( జై భారత్ ) నూతన కమిటీ సభ్యుల సమావేశం



తణుకు ,జూన్ 18 (రాయల్ జర్నలిజం): ఏపీ తెలంగాణ రాష్ట్రాల సలహాదాల సభ్యులు తమరాపు సత్యనారాయణ జై ఆంధ్ర ( జై భారత్ ) సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ నూతన కమిటీ సభ్యులు సమావేశం ఈరోజు తణుకు కార్యాలయాల్లో జరిగిందని ఏపీ తెలంగాణ సలహాదారుల సభ్యులు తమరాపు సత్యనారాయణ తెలిపారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వ్యవస్థాపక అధ్యక్షులు బీ హెచ్ సమిత్రానందన్ పాల్గొన్నారు అని సత్యనారాయణ తెలిపారు . ఏపీ రాష్ట్ర సలహాదాల సభ్యులు పి ఏడుకొండలు మాట్లాడుతూ ఈరోజు జిల్లా కమిటీలో అధ్యక్షులు కార్యదర్శులను నియమించమని వారికి నియామక పత్రాలు అందజేశామని తెలిపారు .ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

# జై ఆంధ్ర (జై భారత్ )సమాచార హక్కు సంఘం జిల్లా అధ్యక్షులుగా వసంతాడ హరీష్



తణుకు ,జూన్ 18 (రాయల్ జర్నలిజం): (జై భారత్ ) సమాచార హక్కు హక్కు సంఘం పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులుగా వసంతాడ హరీష్ ను నియమించినట్లు రాష్ట్ర చైర్మన్ బి.హెచ్ సుమిత్రానందన్ మీడియా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సుమిత్రానందన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ సమాచార హక్కు చట్టాన్ని అందుబాటులో తీసుకురాడమే కాకుండా ప్రతి ఒక్కరికి లక్ష్యంగా ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల్లో అంకుత దీక్షతో పనిచేస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన పశ్చిమగోదావరి జిల్లా ఏడు నియోజకవర్గాలకు అధ్యక్షులుగా వసంతాడ హరీష్ ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ముఖ్య సలహాదారులు వజ్ర భారతి పేపర్ ఎడిటర్ పమ్మి ఏడుకొండలు నూతనంగా ఎన్నికైన హరీష్ కు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సమాచార హక్కు చట్టం రాష్ట్ర నాయకులు తమరపు సత్యనారాయణ, ఉన్నారు. అనంతరం హరీష్ మాట్లాడుతూ: జిల్లాలోని భీమవరం, నరసాపురం పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెం , ఉండి, పరిధిలో ఉన్న ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తామని, ఏ అధికారి అయిన పౌరుడు అడిగిన సమాచారాన్ని తగిన సమయంలో ఇవ్వాలి, ఒకవేళ ఎవ్వని వారిపై వారిపై స్పందిస్తామని సత్వరమే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అధికారులు ప్రతి ఒక్కరూ సమాచారం హక్కు చట్టం 2005 ప్రకారం ప్రతి పౌరుడుకు 30 రోజులలోపు తమ అడిగిన సమాచారం అందించడం వారి కర్తవ్యం అని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకునే లాగా మేము ముందుకు కొనసాగుతామని ఆయన తెలిపారు.

# మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా: బండారు

కొత్తపేట ,జూన్ 18 (రాయల్ జర్నలిజం):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ హామీ ఇచ్చారు. వాడపాలెం గ్రామంలో వారి స్వగృహముల నందు మంగళవారం ఆత్రేయపురం, ఆలమూరు, రావులపాలెం మండలాల మీసేవ నిర్వాహకులు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు లను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ నా విజయానికి అందరూ కృషిచేశారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మీ సేవ నిర్వాహకులు గతప్రభుత్వపాలనలో ఎదుర్కొన్న సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి లోకేష్ ల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మీసేవ కేంద్రాలలో ఎప్పటి నుంచో ఉన్న పౌర సేవలను వైసీపీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా తొలగించడం వల్ల ప్రజలు అనేక ఇక్కట్లు పడడమే కాకుండా మీ సేవ నిర్వాహకులుఉపాధి కోల్పోయారని వారు వాపోయారు. కనీసం మా సమస్యలు చెప్పుకోవడానికి కూడా అవకాశం ఇవ్వకుండా నిరంకుశ పాలన చేశారని నిర్వాహకులు



ఆవేదన వ్యక్తంచేశారు. న్యాయం చేయాలని కోరగా ఎమ్మెల్యే సత్యానందరావు స్పందించారు. మీ సేవ నిర్వాహకులు తణుకు కొండలరావు, సత్తి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, ఆచంట శ్రీనివాసు, అంగర సింగిబాబు, దివాకర్, శంకర్, కె.ప్రసాద్, యు వెంకటేశ్వరరావు, ఎం ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంగన్వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



కొత్తపేట ఆలమూరు ,జూన్ 18 (రాయల్ జర్నలిజం):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు అంగన్వాడీల ద్వారా చిన్నారులకు చదువుతో పాటుగా సరైన పౌష్టిక ఆహారం అందించి,ఆట పాటలు నేర్పడం జరుగుతోందని కొత్తపేట నియోజకవర్గం ఐసిడిఎస్ సిడిపిఓ పి.శారద అన్నారు. మండల కేంద్రమైన ఆలమూరు, మడికి గ్రామాల్లో గల అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం ఘనంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి చిన్నారుల తల్లులతో మాట్లాడారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించాలని తల్లిదండ్రులను కోరారు.అదేవిధంగా మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని టీచర్లను ఆదేశించారు.అలాగే గత సంవత్సరంలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చిన పిల్లలు ఏమి నేర్చుకున్నారు, వారు అందించే పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు ఎలా సహాయపడింది తదితర అంశాలను సూపర్వైజర్లు నాగలక్ష్మి,వరలక్ష్మి దేవిలు తల్లులకు వివరించారు.గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు చదువును పూర్తి చేసి ఒకటో తరగతికి అర్హత పొందిన పిల్లలకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, చంటి బిడ్డ తల్లులు, కిషోర్ బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పెల్ల గ్రామ సర్పంచ్ వైసిపి పార్టీ విడి జనసేనలోకి చేరిక

కొత్తపేట ఆలమూరు ,జూన్ 18 (రాయల్ జర్నలిజం):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్యలు ఇటీవలే వైసిపి పార్టీకి రాజీనామా చేసి నేడు వాడపాలెంలో బండారు శ్రీనివాస్ కార్యాలయం వద్ద జనసేన పార్టీలో చేరడం జరిగింది. కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా దంపతులు ఇద్దరూ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీనుకి సన్మానం చేసి, గ్రామాభివృద్ధికి, పార్టీ బలోపేతం చేయడానికి కృషిచేస్తాం అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్యనారాయణ (సత్య), సోము గంగాధర్, పల్లా శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు సోము శ్రీనివాస్ ఎంపీటీసీ




జాంపోలు నాగేశ్వరరావు, నాగిరెడ్డి మహేష్, తోరాటి వెంకటేశ్వర్లు, తోరాటి నాని, ఆకుల వెంకన్న, దంగేటి సత్యనారాయణ, కర్ర నాగశివ, అన్యం దుర్గరావు, శెల్లిశెట్టి వెంకన్న, ఆకేటి బాలు, మల్లవరపు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూన్ 18 : పట్టణంలో ఈనెల 9,10 తారీకులలో ఒంటరిగా రోడ్డుపై వెళుతున్న మహిళల మెడలో దొంగతనం జరిగిన విషయం అందరికీ తెలిసినదే. ఈ విషయమై సీఐ సుధాకర్ రెడ్డి ఆదేశాలతో ఎస్సై భక్తవత్సలం మరియు సిబ్బంది కొత్తపల్లి ఏరియాలో నివాసం ఉండే షేక్ మహమ్మద్ మోసిన్ కరీం సాబ్ అను వ్యక్తిని అరెస్టు చేసి గౌరవ రాయచోటి కోర్టు యందలి హాజరు పరుచగా గౌరవ కోర్టు వారు ముద్దాయికి 14 రోజుల రిమాండ్ ను విధించడం జరిగినదని తెలుపడమైనది. అలాగే ముద్దాయి వద్ద 26 గ్రా" గొలుసు, 40 గ్రాములు కలిగిన 2 గొలుసులను స్వాధీన పరుచుకున్నామని, వీటి విలువ సుమారు 4 లక్షల రూపాయలు ఉంటుందని,అలాగే దొంగతనానికి ఉపయోగించిన సుజుకి ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామని తెలుపడమైనది. ఈ ఆపరేషన్ ప్రక్రియలో సిబ్బంది జగన్,బర్కత్,మహేంద్ర మరియు సురేంద్రలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు సిఎం ఫోటో వితరణ



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 18 : మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్,ఎం పి డి ఓ కార్యాలయాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మదనపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే షాజహాన్ బాష ఫొటోలను మండలపార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడు వితరణ చేశారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఫొటోలు ఉండాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఫొటోలు వితారణ చేసినట్లు విజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అల్తాఫ్, సిసి వెంకటరమణ, జావీద్, మొహమ్మద్, చిన్నోడు, చంద్రప్ప, నరసింహులు, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాభారత యజ్ఞంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్ రెడ్డి



రాయల్ జర్నలిజం ( రామాపురం ) జూన్ 18 : రామాపురం లో జరుగుతున్నటువంటి మహాభారత యజ్ఞంలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ద్రౌపతి కళ్యాణం రంగ రంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమాన్ని తిలకించినటువంటి గడికోట ద్వారకా రెడ్డి మాట్లాడుతూ మహాభారతం జరపడం వల్ల వర్షాలు బాగా పడతాయి ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారు ఇలాంటి మహాభారతాలను ప్రత్యేక ఎంతో ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి మద్దిరేవుల రవి కుమార్ రెడ్డి గడికోట ధనంజయ రెడ్డిఅయోధ్య పురం ప్రసాద్ రెడ్డి ఎం.ఎల్ వెంకట్రామిరెడ్డి అయోధ్య పురం శ్రీనివాస్ రెడ్డి భగవాన్ రెడ్డి ముమ్మసాని రాజగోపాల్ రెడ్డి జి దొరస్వామి నాయుడుఎస్ గంగిరెడ్డి కర్ణ యోగాంజుల్ రెడ్డి ఆది అన్న సానపరెడ్డి సుబ్బారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రస్తుత సొసైటీ చైర్ పర్సన్ గా జాస్తి భాస్కర్ రావు నియామకం

కొత్తపేట ఆలమూరు :డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల పరిధిలోగల పెదపళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రస్తుత అధ్యక్షునిగా జాస్తి భాస్కర్ రావును కూటమి నాయకులు గ్రామ రైతులు ఏకగ్రీవంతో నియమించడం జరిగింది. ముందుగా జాస్తి భాస్కర్ రావును గ్రామ రైతులు కూటమి నాయకులు పూలమాలలతో దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించి ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరణ అనంతరం జాస్తి భాస్కర్ రావు మాట్లాడుతూ, సొసైటీ పరిధిలోని రైతుల అభ్యున్న తికే తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో, సలాది నాగేశ్వరరావు, అల్లూరి సత్యనారాయణ, గారపాటి శ్రీనివాస్, బొబ్బ ఏసుబాబు, యన్నన బుజ్జి, పడాల నాగేశ్వరరావు ,మాకిరెడ్డి బాబి, బలుసు శ్రీనివాస్, యన్నన రాజేష్ ,నామాల వెంకటేష్, చెల్లబోయిన రాజు, నీలం కిషోర్, కూటమి కార్యకర్తలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పిల్లలు ఉండవలసింది పనిలో కాదు- బడిలో: రీజనల్ జాయింట్ డైరెక్టర్

భీమవరం,జూన్ 18 (రాయల్ జర్నలిజం): నేడు స్థానిక 39 వార్డులో నివసిస్తున్న వారిని నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా రీజినల్ జాయింట్ డైరెక్టర్ జి. నాగమణి కలిసి బడికి వెళ్ళని మరియు మధ్యలో బడి మానేసిన బడి ఈడు పిల్లల్ని వారి యొక్క తల్లితండ్రులతో మాట్లాడి బడిలో చేర్చారు .ఈ సందర్భంగా ఆర్జెడి మాట్లాడుతూ ప్రభుత్వము రాష్ట్ర వ్యాప్తంగా నేను బడికి పోతా అనే కార్యక్రమాన్ని జులై 12 వరకు బడి ఈడు పిల్లల్ని అందర్నీ బడిలో చేర్చుట ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రభుత్వము నేడు ప్రతి విద్యార్థికి బుక్స్ బ్యాగులు షూస్ ,సాక్స్ ,యూనిఫామ్ మొదలగు నవి స్టూడెంట్ కిట్స్ మరియు పౌష్టికరమైన మంచి, రుచికరమైన భోజనము అందజేస్తుందని మరియు పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు కలగ చేశామని అన్నారు . డిజిటల్ విద్య అందజేస్తున్నామనివీటిని ఉపయోగించి ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లల్ని అందరినీ బడిలో చేరేలా చూడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా టెంట్లలో నివసిస్తున్న తల్లిదండ్రులను ఒప్పించి వారి పిల్లలను పాఠశాలలో చేర్పించారు . లంకపేట స్లం ఏరియాలో నివసిస్తున్న వారి ప్రతి ఇంటికి వెళ్లి బడికి వెళ్ళని పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులను ఒప్పించి ఒప్పించి వారిని బడిలో చేర్పించారు ఈ సందర్భంగా ఆరో తరగతి చదివి ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు కట్టలేక రెండు సంవత్సరాలుగా బడి మానివేసిన మౌనిక అనే విద్యార్థిని ప్రైవేటు పాఠశాల



యజమానితో మాట్లాడి తీసి తీసి ఇచ్చేలా చేసి పి ఎస్ ఎం గాడ్స్ గర్ల్స్ స్కూల్లో చేర్చేలా చర్యలు తీసుకున్నారు ఇదే విధంగా ఫీజులు కట్టలేక మానివేసిన పిల్లలను బడి మధ్యలో మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వెళ్లాలా చేశారు. బడిలోకి బడిబయట పిల్లలు లేని నూరు శాతం గ్రామంగా గ్రామంగా ప్రకటించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆర్జెడి అన్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి. శ్యాంసుందర్ మాట్లాడుతూ నేడు నేను బడికి పోతా కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యా శాఖ మరియు సమగ్ర శిక్ష చేపట్టిందని గ్రామాల్లోని బడి బయట ఉన్న పిల్లలను గ్రామ వాలంటీర్లు మరియు ఇతర సంస్థలతో గుర్తించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించడం జరుగుతున్నదని ,నేడు ఈ టెంట్లలో మరియు సమ్మేరియాల్లో నివసిస్తున్న తల్లిదండ్రులను ఒప్పించి బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించడం ఆర్జెడి గారి సమక్షంలో జరిగిందని అన్నారు ఈ కార్యక్రమానికి ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు మరియు భీమవరం రోడ్ క్లబ్ సెక్రటరీ షేక్ బాబాజీ సాహెబ్ ఈ టెంట్లలో మరియు స్లమ్మి ఏరియాలో ఉన్న విద్యార్థులను గుర్తించి వారి ప్రాంతంలోసేవా కార్యక్రమాలు నిర్వహించి వారి పిల్లలను పాఠశాలలో చేరే విధంగా చేయుట అభినందనీయమని అన్నారు.మరియు ప్రధానోపాధ్యాయులు షేక్ బాబాజీ సాహెబ్,ప్రధానోపాధ్యాయులు డి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులను తమ సొంత ఖర్చులతో ఆటోలో పాఠశాలకు తీసుకువెళ్లి ప్రతిరోజు వెళ్లేలాచూస్తామని అన్నారు. పిల్లలకు ఆజేడి మేడం జి. నాగమణి గారు బిస్కెట్స్, స్వీట్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో శ్రీ రామ్ ,సెక్టోరియల్ ఆఫీసర్స్ సిహెచ్ ,సుబ్రమణ్యం, వై. చంద్రశేఖర్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. నినాదనాలతో వార్డులో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి .శ్యాంసుందర్ మాట్లాడుతూ మేము కూడా పేద తరగతినుండే పైకొచ్చినమని ఇప్పుడు ఆఫీసర్లుగా ఉంటున్నామని అందరూ బడికి వెళ్లి బాగా చదివితే మంచి ఉన్నత స్థితికి చేరతారని పిల్లలను ఉద్దేశించి అన్నారు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి. నాగమణి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కావున ప్రతి ఒక్కరు బడి పిల్లలు బడిలో చేరి ప్రభుత్వం అందిస్తున్న అమూల్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థితికి రావాలని పిలుపునిచ్చారు.

# మన ఊరి బడి – మన పాలిట గుడి

కడియం: కడియం ఆంధ్రప్రదేశ్ సర్వ శిక్ష ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు "నేను బడికి పోతా" అనే కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా కడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. సత్యనారాయణ ప్రారంభించగా, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణ వందల మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. 'బడికి పోదాం – భవితను మార్చుకుందాం' 'ఆడ మగ తేడా వద్దు– చదివే అందరికీ ముద్దు' బడిలోనే– రక్షణ, బడిలోనే భవిష్యత్తు, అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రధాన వీధుల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు సువర్ణవేణి, గిరిజ,

# నిమిషం లేటు.. భోరుమన్న సివిల్స్ అభ్యర్థి తల్లిదండ్రులు..



అమరావతి :ఒకే ఒక్క నిమిషం ఆలస్యం ఒక కుటుంబానికి ఊహించని దు:ఖాన్ని కలిగించింది. ఓ యువతి తల్లిదండ్రులను భోరున విలపించేలా చేసింది. కన్నతల్లి సొమ్మసిల్లి పడిపోగా.తండ్రి నిస్సహా స్థితికి జారుకున్నాడు. కళ్ల ఎదుట తల్లిదండ్రుల పరిస్థితిని చూసి ఆ యువతి నిర్ఘాంతపోయింది. గురుగ్రామ్‌కు చెందిన ఓ యూపీఎస్సీ సివిల్స్ అభ్యర్థికి ఈ పరిస్థితి ఎదురైంది.జూన్ 16న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ దేశవ్యాప్తంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించింది. ఈ ప్రిలిమినరీ పరీక్ష కోసం గుర్‌గ్రామ్‌కు చెందిన దంపతులు తమ కుమార్తెను ఎగ్జామ్ సెంటర్‌కు తీసుకెళ్లారు. అయితే నిర్దేశించిన సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైన కారణంగా సదరు అభ్యర్థిని పరీక్ష రాసేందుకు అధికారులు అనమతించలేదు. ఎగ్జామ్ సెంటర్‌లోకి ప్రవేశం కల్పించలేదు. ప్రాధేయపడినా అధికారులు కనికరించలేదు. దీంతో తమ కుమార్తె పడిన కష్టానికి ఫలితం దక్కే అవకాశం లేదని, మరో ఏడాది నిరుపయోగంగా మారుతుందని యువతి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. కన్నీరుమున్నీరయ్యారు. తల్లి అయితే ఏకంగా సొమ్మసిల్లి కిందపడిపోయింది.కళ్ల ఎదుటే తల్లిదండ్రులు ఈ విధంగా బాధపడుతుండడాన్ని చూసిన అభ్యర్థి ధైర్య తెచ్చుకొని తల్లిదండ్రులను ఓదార్చింది. "మంచి నీళ్లు తాగు నాన్నా", "వచ్చే సంవత్సరం రాయవచ్చు అమ్మా" అంటూ ఇద్దరికీ సముదాయించే ప్రయత్నం చేసింది. 'మీరు ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నారు" అంటూ మృదువుగా మందలించింది. అయితే ఒక సంవత్సరం వృథాపోయిందంటూ తల్లిదండ్రులు ఇద్దరూ వాపోయారు. ఇదేమీ పెద్ద సమస్య కాదు అంటూ యువతి సమాధానం ఇచ్చింది. ఇంకా చాలా వయస్సు ఉందంటూ వారికి అర్థమయ్యేలా వివరించింది. సొమ్మసిల్లి పడిపోయిన తల్లిని యువతి, ఆమె తండ్రి పక్కకు తీసుకెళ్లారు. కాగా ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను అక్కడున్నవారు తమ సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించారు. కూతురి కోసం తల్లిదండ్రులు ఆ విధంగా తల్లడిల్లిపోవడాన్ని చూసి నెటిజన్లు చలించి పోతున్నారు. సోషల్ మీడియా వేదికగా వారికి ధైర్యం చెబుతున్నారు.

# మంత్రి అచ్చెన్న సంచలన వ్యాఖ్యలు



అమరావతి : కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తొలిసారిగా సోమవారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారి వీరు జిల్లాకు రావడంతో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐదు సంవత్సరాలు అవమానాలు పడ్డారు. నేను మాట ఇస్తున్నాను. రేపటి నుంచి అధికారులకు సమావేశం పెట్టి చెబుతాను. రేపటి నుంచి ప్రతి కార్యకర్త ఎస్పై దగ్గరకు వెళ్లినా, ఎమ్మార్వో దగ్గరకు వెళ్లినా ఎండీవో దగ్గరకు వెళ్లినా ఏ ఆఫీస్‌కు వెళ్లినా మీరు పసుపు బిళ్ల పెట్టుకొని వెళ్లండి మీకు గౌరవంగా కుర్చీ వేసి టీ ఇచ్చి మీ పని ఏంటని అడిగి మీ అందరికీ పని చేయించే విధంగా అధికారులకు లైన్‌లో పెడతాను.ఎవరైనా ఒకరో ఇద్దరో నా మాటకు జవదాటితే ఏమవుతారో వారికి నేను చెప్పవలసిన అవసరం లేదు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని 2019-24లో పరిపాలన ఎలా జరిగిందో చూశామన్నారు. రాష్ట్రంలో తన పార్టీ తప్ప ఇంకొకరు ఉండకూడదన్నట్లు జగన్ వ్యవహరించారన్నారు. ఎప్పుడూ ఇన్ని బాధలు పడలేదన్నారు అచ్చెన్న. పార్టీ ఉంటుందా లేదా అని నిద్రలేని రాత్రులు గడిపానని , కష్టపడి పనిచేశానని తెలిపారు.

# పిల్లలకు హెల్దీ లంచ్‌బాక్స్.. ఇలా చేస్తే ఇష్టంగా తినేస్తారు!



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో బడిగంట మోగింది.. స్కూల్‌కి వెళ్లే పిల్లలు ఉన్న ఇళ్లల్లో హడావుడి మొదలైంది.. యూనిఫామ్, పుస్తకాలూ, బ్యాగూ, షూ..ఇవన్నీ ఒక ఎత్తయితే, వారికి లంచ్ బాక్స్ ప్యాక్ చేయడం మరో పెద్ద పని! రోజూ ఏం వండి బాక్స్ పెట్టాలి? ఏం పెడితే ఇష్టంగా తింటారు? అని ఇంట్లో తల్లులు తెగ ఆలోచిస్తూ కొన్నిసార్లు ఒత్తిడికి గురవుతుంటారు.


**ఈ సమస్యకు చెక్ పెట్టే కొన్ని చిట్కాలు, సూచనలు ఇవిగో..**

పిల్లలకు లంచ్ ఏం ప్రిపేర్ చేయాలా అని ఆలోచించి అప్పటికప్పుడు ఏదో ఒకటి చేయాలనే ప్రయత్నంలో ఆందోళన పడుతుంటారు చాలా మంది పేరెంట్స్. అందువల్ల ఈ వారం మీ పిల్లలకు ఏం వండి పెట్టాలనుకుంటున్నారో ఒక లిస్ట్ ముందే రెడీ చేసుకోండి. అందుకు అవసరమైన సరకులు కొని తెచ్చి ఇంట్లో సిద్ధంగా ఉంచుకోండి. రోజూ ఒకేరకమైన డిష్ కాకుండా రకరకాల ఆహార పదార్థాలు ఉండేలా చక్కగా ప్లాన్ చేసుకుంటే..

**బాక్స్ పెట్టే చివరి నిమిషంలో ఒత్తిడి ఉండదు.**

భోజనం రెడీ చేసి బ్యాగ్‌లో సర్దే ప్రక్రియలో పిల్లల్ని భాగస్వాముల్ని చేయండి. వారి లంచ్ బాక్స్‌లో వారికి ఏం కావాలో అడిగి ఆ మేరకు ప్యాక్ చేయడానికి ప్రయత్నిస్తే మేలు. దీనివల్ల మీ పిల్లలు తినని పదార్థాలేంటో, వారికేం కావాలో తెలుస్తుంది.లంచ్ బాక్స్‌లో కూర, అన్నం మాత్రమే కాకుండా.. పండ్లు, డ్రైఫ్రూట్స్ వంటి విటమిన్లు, ప్రొటీన్లు ఉండే వాటినీ బాక్స్‌లో ప్యాక్ చేసి పెట్టాలి.అలాగైతే పిల్లలు ఇష్టంగా తినే ప్రయత్నం చేస్తారు. తద్వారా ఆరోగ్యంగా, నిత్యం ఎనర్జిటిక్‌గా ఉంటారు.విరామ సమయంలో తినేందుకు పల్లీపట్టి, డ్రైఫ్రూట్స్, పలు రకాల గింజల (నట్స్)తో చేసిన లడ్డూలు, లేదా అరటిపండు పెడితే మంచిది.రెడీ చేసిన లంచ్‌ని పెట్టేందుకు నాణ్యమైన బాక్స్‌ను ఎంపిక చేసుకోండి. అన్నీ కలిపి ఉంచేలా కాకుండా వేటికవి వేరుగా ఉండేలాంటి బాక్స్‌లలో ప్యాక్ చేసేలా జాగ్రత్త పడండి.హాట్ బాక్సుల్లో ఆహారం ఉంచితే సరైన ఉష్ణోగ్రతలో తాజాగా ఉంటుంది.ఐదారేళ్లలోపు పిల్లల పొట్ట మరీ చిన్నగా ఉంటుంది. వాళ్లు కొంచెం కొంచెమే తినగలరు. అందుకే మీల్స్, స్నాక్స్ రూపంలో రోజుకి కనీసం ఆరుసార్లు తినేలా చూసుకోవాలి. పైగా నిరంతరం ఆడుతుంటారు కాబట్టి పెద్దవాళ్లతో పోలిస్తే వాళ్లకి శక్తి చాలా అవసరం.కాబట్టి బాక్సు సైజు మీద కాకుండా అందులో పెట్టే ఆహారం విషయంలోనే శ్రద్ధ వహించాలంటున్నారు పోషకాహార నిపుణులు.మీ పిల్లలు బాగా తినేవేంటో గమనించండి. వారంలో ఆరు లేదా ఐదు రోజులకీ పక్కాగా ప్రణాళిక వేసుకోండి. అదీ పిల్లల్నే అడిగి చేసుకుంటే మంచిది. అన్నం, కూర కన్నా ఆ రెండింటినీ కలిపి చేసిన రైస్ వెరైటీ చాలామందికి నచ్చుతుంది.అందుకే పాలక్, టమాటా, క్యారెట్, బీట్‌రూట్, మిక్స్‌డ్ వెజిటబుల్, జీరా, పనీర్, ఎగ్‌ఫ్రైడ్ రైస్.. వంటి వాటిని రైతా కాంబినేషన్‌తో వారం మెనూలో రెండు రోజులకోసారి చొప్పున రెండు రోజులపాటు చేర్చొచ్చు.మిగిలిన నాలుగు రోజుల్లో మెంతి, పాలకూర, మునగాకు, ఆలూ... వంటి వాటిని కలిపి చేసిన చపాతీ లేదా పరోటాబీ కూరగాయ ముక్కలన్నీ కలిపి చేసిన నూడుల్స్ లేదా పాస్తాబీ సేమ్యా ఉప్మా లేదా ఊతప్పంబీ పొంగణాలూ, ఇడ్లీ, దోశ లేదా చోళె బతూరాబీ శాండ్‌విచ్ లేదా పిజ్జా.. వంటివి పెడితే ఇష్టంగా తింటారు.ఒక వారం పెట్టినవి ఆ తరువాతి వారం పెట్టకుండా ఐటమ్స్ మార్చుకుంటూ వెళితే ఒకే రకం తింటున్నామన్న ఫీల్ కలగదు.ఉదాహరణకు ఈ వారంలో చపాతీ పెడితే వచ్చే వారం పరోటా చేయొచ్చు. ఆ చపాతీని సైతం ఒకసారి మునగాకుతోనూ మరోసారి పాలక్‌తోనూ చేస్తే మంచిది. దోశ, ఇడ్లీ, చపాతీ, పరాటా వంటివి వాళ్లు తినేందుకు వీలుగా చిన్న చిన్న సైజుల్లో చేస్తే మంచిది.చిన్నారులకు రోజూ పంపించే అల్పాహారంలో బిస్కెట్లు, చాక్లెట్లు, చిప్స్, స్వీట్ కేక్స్, జంక్ ఫుడ్, ఇన్‌స్టంట్ ఫుడ్, నూనె పదార్థాలతో కూడినవి పంపొద్దంటూ నిపుణులు చేసే సూచనల్ని పరిగణనలోకి తీసుకోండి. తాజా పండ్లు, తేలిగ్గా జీర్ణమయ్యే తాజా ఆహార పదార్థాలను పంపిస్తే పిల్లల ఆరోగ్యానికి మేలు.

# కిలో టమాట రూ.200, చికెన్ ఏకంగా రూ.700.. ధరల అదుపుకు ఆ దేశంలో 144 సెక్షన్ విధింపు



లాహోర్ : వారం క్రితం కిలో టమోటా రూ.100 ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ.200కు చేరుకుంది. కేవలం 7 రోజుల వ్యవధిలోనే వంద రూపాయలు పెరగడంతో సామాన్యులు కొనలేక అల్లాడుతున్నారు.ఎక్కడో కాదు.. మన దాయాదులు పాకిస్థాన్‌లో పరిస్థితి ఇదీ. అక్కడ కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. తాజాగా ఈద్ అల్-అదా పండుగ నేపథ్యంలో అక్కడ నిత్యవసర వస్తుల ధరలు మరింత పెరిగాయి. పండ్లు, కూరగాయల ధరలు అకాశాన్ని అంటడంతో ఇదే అదనుగా ధరలను వ్యాపారులు అమాంతం పెంచేశారు. ఇక లాహోర్‌లోని పండ్లు, కూరగాయల విక్రేతలు టమోటా ధరలను పెంచుకుంటూ పోతున్నారు. దీంతో ధరలు అదుపు చేసేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. తాజాగా టమోటాల రవాణాపై నిషేధం విధిస్తూ 144 సెక్షన్‌ను ప్రకటించ వల్సిన పరిస్థితి నెలకొంది. పెషావర్ డిప్యూటీ కమిషనర్ ఈ మేరకు చర్యలు తీసుకున్నారు.పాక్ ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ మార్కెట్ ధరలు మాత్రం నియంత్రణలోకి రావడం లేదు. అక్కడి ప్రభుత్వం నిర్ణయించిన ధరలను వ్యాపారులు భేకాతరు చేస్తున్నారు. ప్రభుత్వ ధరలను రెట్టింపు చేసి కూరగాయలను విక్రయిస్తున్నారు. ముఖ్యంగా పచ్చిమిర్చి, నిమ్మ కాయల ధరలు రెట్టింపయ్యాయి. అల్లం, వెల్లుల్లిని 40 నుంచి 50 శాతం అధిక ధరలకు విక్రయిస్తున్నారు. నిమ్మ కిలో రూ.480 చొప్పున అమ్ముతున్నారు. చికెన్ ధర కిలో అధికారికంగా రూ.494 ఉంటే.. వ్యాపారులు మాత్రం ఇష్టారీతిలో రూ.56లు పెంచేసి కిలో రూ520 నుంచి రూ.700లకు విక్రయిస్తున్నారు.బంగాళాదుంపల ధర కిలో 75 నుంచి 80 రూపాయలు పలుకుతోంది. మరోవైపు పాక్ ప్రభుత్వం ఎ- గ్రేడ్ ఉల్లి ధరలను కిలో రూ.100 నుంచి 105గా నిర్ణయిస్తే.. మార్కెట్లో కిలో రూ.150గా ఉంది. గత సంవత్సరం కూడా ఈద్-ఉల్-అజా సమయంలో పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే.

# మళ్లీ ప్రారంభం కానున్న ప్రధాని మోదీ మన్ కీ బాత్! ఎప్పటి నుంచి అంటే..



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ మూడోసారి తొలిసారిగా 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని జూన్ 30న ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి వీక్షకులందరి నుండి ప్రోగ్రామ్ కోసం ఆలోచనలు సూచనలను కోరారు. ఈ నెలవారీ రేడియో కార్యక్రమం ఈ 111వ ఎపిసోడ్ చాలా ప్రత్యేకంగా ఉంటుంది, ఎందుకంటే మోడీ మూడవసారి ప్రధాని అయిన తర్వాత ఇది మొదటి ఎపిసోడ్. ప్రవర్తనా నియమావళి కారణంగా, ప్రధాని మోదీ ఈ నెలవారీ కార్యక్రమం ప్రసారం కావడం లేదు.11వ ఎపిసోడ్ ప్రత్యేకంగా పరిగణిస్తున్నారు. ఎందుకంటే ఈ కార్యక్రమంలో మూడవసారికి మెజారిటీని అందించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేయడంతో పాటు ప్రభుత్వ ప్రాధాన్యతలను పంచుకోవచ్చు. మన్ కీ బాత్ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోడీ నెలవారీ రేడియో కార్యక్రమం. దేశానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు, సమస్యలపై ప్రధాని ఇక్కడ మాట్లాడతారు. ఈ షో 9 సంవత్సరాల క్రితం 3 అక్టోబర్ 2014న ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆల్ ఇండియా రేడియో , దూరదర్శన్ లలో ప్రతి నెలా చివరి ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రసారం అవుతుంది.

# కేజీహెచ్ ఐసీయూలో పేలిన వెంటిలేటర్ బ్యాటరీ..



విశాఖపట్నం: విశాఖ కేజీహెచ్‌లో సోమవారం అర్ధరాత్రి ప్రమాదం చోటుచేసుకుంది.హఠాత్తు ఘటనతో రోగులు, సహాయకులు భయాందోళన చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి..కేజీహెచ్ సీఎస్ఆర్ బ్లాక్ ఐసీయూ వార్డులోని వెంటిలేటర్ బ్యాటరీ సోమవారం అర్ధరాత్రి పేలి మంటలు చెలరేగాయి. వార్డు మొత్తం పొగ వ్యాపించడంతో భయానక పరిస్థితి నెలకొంది. రాత్రి విధుల్లో ఉన్న వైద్యులు హుటాహుటిన అక్కడికి చేరుకుని వార్డులో ఉన్న ఏడుగురు రోగులను పిల్లలు, సర్జికల్ ఐసీయూకి తరలించారు. తర్వాత వెంటిలేటర్‌కు విద్యుత్తు సరఫరాను నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. అగ్నిమాపకశాఖ అధికారులు వచ్చే సరికి మంటలు అదుపులోకి వచ్చాయి. కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ శివానంద ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులందరూ సురక్షితంగా ఉన్నారని చెప్పారు. ప్రమాదానికి దారి తీసిన కారణాలపై విచారణ జరిపిస్తామన్నారు. రాత్రి 12గంటల సమయంలో ప్రమాదం చోటుచేసుకుందని, 1గంట సమయానికి పూర్తిగా అదుపులోకి వచ్చిందని తెలిపారు.

# హిమంత బిశ్వ శర్మ నిర్ణయం.. దేశమంతా అమలుపరిస్తే ఎంత బాగుంటుంది?



న్యూఢిల్లీ : అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీసుకున్న నిర్ణయంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశమంతా ఈ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. జులై నుంచి ఉన్నతాధికారులు, మంత్రులు తమ విద్యుత్తు బిల్లులను తామే చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు.తనతో పాటు చీఫ్ సెక్రటరీ కూడా జులై ఒకటో తేదీ నుంచి తాము వినియోగించే విద్యుత్తు బిల్లులను తామే చెల్లించనున్నామని హిమంత బిశ్వశర్మ తెలిపారు. మంత్రులు, ఉన్నతాధికారులు తమ నివాసాలకు వినియోగించే విద్యుత్తు బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తూ వస్తుంది.వాళ్లే చెల్లించేలా...ప్రజలు చెల్లించే పన్నుతో ప్రజాసేవ చేసే వారికి ఎలా వినియోగిస్తారన్న ప్రశ్నకు హిమంత శర్మ తన చర్యల ద్వారా జవాబిచ్చినట్లయింది. ప్రభుత్వానికి ప్రజలు చెల్లించే పన్నుల సొమ్ముతో ప్రభుత్వ అధికారులకు, మంత్రులకు విద్యుత్తు బిల్లులు చెల్లించబోమని ఆయన స్పష్టంచేశారు. దీనివల్ల విద్యుత్తును ఆదా చేయడమే కాకుండా, ప్రభుత్వంపై భారం కూడా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. హిమంత బిశ్వ శర్మ నిర్ణయం దేశంలోని అన్ని రాష్ట్రాలూ అమలు చేయాలని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు.

# అమెజాన్‌లో ఆ పేరుతో గంజాయి అమ్మకం.. ఏపీ హోం మంత్రి అనిత సంచలన కామెంట్స్..



అమరావతి : ఆంధ్రప్రదేశ్ హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత సంచలన కామెంట్ చేశారు. అమెజాన్?లో కర్రీ లీవ్స్ పేరుతో గుట్టుగా గంజాయి విక్రయిస్తున్నారని అరోపించారు.గంజాయి విక్రయంపై పోలీసు ఉన్నతాధికారి నుంచి తనకు సమాచారం అందిందన్నారు. తక్షణం వాటిని నియంత్రిస్తామని తెలిపారు. మూడు రోజుల క్రితం రాష్ట్ర హోం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వంగలపూడి అనిత యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. ఈరోజు విశాఖలో పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి గంజాయి సరఫరా నియంత్రణపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఏజెన్సీ జిల్లాల్లో గతంలో పనిచేసిన కొందరు సర్కిల్ ఇన్స్పెక్టర్?లను కూడా పిలిపించారు. విచ్చలవిడిగా అందుబాటులోకి వచ్చిన గంజాయిని అరికట్టేందుకు.. తగు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా ఆమె అధికారులు కోరారు. గంజాయిపై ఉక్కు పాదం మోపుతానని అందుకు అందరి సహకారం కావాలని కోరారు. ముఖ్యంగా విశాఖలో చాలా ప్రాంతాల్లో చీకటి పెడితే చాలు యువకులు గంజాయి తాగుతూ ఆ మత్తులో విచక్షణ రహితంగా దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. గాంజా వ్యాపారం చేయాలనుకున్న వాళ్ళు నేటి నుంచి ఆలోచనలు విరమించుకోండని హెచ్చరించారు.ఆంధ్ర ప్రదేశ్ గాంజా హబ్?గా మారిపోయిందనీ, దీనిపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి నేటి నుంచే రాత్రి వేళల్లో గుంపులుగుంపులుగా ఉన్న వాళ్ళను విచారించాలని ఆదేశించారు. విశాఖపట్నంను గంజాయి రాజధానిగా మార్చారన్నారు. గంజాయి కేసులో రాష్ట్ర వ్యాప్తంగా 385 కేసులు నమోదైతే ఒక్క వైజాగ్ నుంచే 1252 మంది పట్టుబడినట్లు తెలిపారు. వీరందరూ జైల్లో శిక్ష అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐదేళ్లలో గత ప్రభుత్వం ఒక్కసారి కూడా గంజాయిపై సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. గంజాయిని కంట్రోల్ చేసేందుకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. గంజాయి నిర్మూలన, ఉమెన్ ప్రొటెక్షన్, భూకబ్జాల నివారణ లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. గంజాయి పండించే వారికి భయం క్రియేట్ కావాలి.. అదే క్రమంలో వారికి జీవనోపాధి కల్పించాలి కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఏపీలో దిశ యాక్ట్ లేదు.. దిశ పోలీస్ స్టేషన్‌లు లేవన్నారు. దిశ పోలీస్ స్టేషన్?లను మహిళా పోలీసు స్టేషన్?లుగా మారుస్తా అన్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలపై దాడులు జరుగుతున్నట్టు వస్తున్న వార్తలపై హోం మంత్రి స్పందించారు. దాడులు జరుగుతున్నాయో, దాడులు స్వయంగా చేసుకుంటున్నారో విచారణ జరిపిస్తామన్నారు. తమ పార్టీవారు తప్పు చేసినా తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే తమ కార్యకర్తలు సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఇళ్లకు పరిమితమయ్యారని చెప్పారు.

# సీఎం చంద్రబాబు హెచ్చరికలతో జారుకునే ప్రయత్నం.. చెక్ పెట్టిన సిఎస్



అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో గత ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే.దీంతో కొంతమంది అధికారులు వేరే చోటే ఉద్యోగాలు చూసుకుని తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు.ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సత్యనారాయణ తాజాగా అదేబాటలో నడిచారు. మూడు రోజుల క్రితం నార్త్ ఈస్టర్న్ రైల్వేలో జాయిన్ అయ్యారు. అటు రైల్వే ఉన్నతాధికారులు కూడా వెంటనే పోస్టింగ్ ఇచ్చారు. దీంతో మార్గం సుగుమం అయిందనకున్న సత్యనారాయణకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శి నీరబ్ కుమార్ భారీ జలక్ ఇచ్చారు. ఈస్టర్న్ రైల్వేలో సత్యనారాయణ జాయిన్ అవ్వాలంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రిలీవింగ్ అర్డర్ సమర్పించాల్సి ఉంటుందని సీఎస్ నిలిపివేశారు. గత ప్రభుత్వంలో సత్యనారాయణ వైసీపీ నేతలకు అనుకూలంగా పని చేశారనే ఆరోపణలు వెల్లువెత్తడంతో సత్యనారాయణను రిలీవ్ కావొద్దంటూ ఆదేశాలు జారీ చేశారు. అటు ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రావత్ ఈ నెల 18 వరకూ లీవ్‌లో ఉండటంతో సత్యనారాయణ ప్రయత్నాలకు చీఫ్ సెక్రటరీ చెక్ పెట్టారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# తనకు ఆ భద్రత చాలంటూ.. మంత్రి లోకేష్ సంచలనం... ఆయన నిర్ణయాలు నెక్స్ట్ లెవల్!

అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐటి మరియు విద్యాశాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ తన శాఖల అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. సంచలన నిర్ణయాలు తీసుకుంటూ దూకుడుగా ముందుకు సాగుతున్నారు. నేడు మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. మంగళగిరిలో లోకేష్ బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులతో కలిసి బక్రీద్ ప్రార్ధనల్లో పాల్గొన్నారు. బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారన్న లోకేష్ బక్రీద్ మతసామరస్యానికి ప్రతీక అన్నారు. మంగళగిరి అంజుమన్ ఈ హిమాయతుల్ ఇస్లాం ఈద్గాలో లోకేష్ బక్రీద్ ప్రార్ధనలో పాల్గొనడానికి వెళ్లిన సందర్భంలో ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. అయితే మంత్రి లోకేష్ పర్యటన నేపథ్యంలో ఆయనకు భద్రత విధుల్లో పలువురు ఉన్నతాధికారులు ఉన్న విషయాన్ని లోకేష్ గమనించారు. దీంతో ఆయన సంచలన నిర్ణయం తీసుకున్నారు. తనకు భద్రతా విధుల్లో పలువురు ఉన్నతాధికారులు ఉండడంతో ఉన్నతాధికారులు తన భద్రతా విధుల్లో పాల్గొనవద్దని మంత్రి లోకేష్ వారికి సూచించారు. తనకు ఎప్పుడూ కల్పించే భద్రత కల్పిస్తే చాలని, తనకోసం అదనంగా ఉన్నతాధికారులు తమ సమయాన్ని వృధా చేయవద్దని లోకేష్ సూచించారు. తనకోసం ఉన్నతాధికారులు భద్రతా విధుల్లో పాల్గొనే బదులు మంగళగిరిలో ప్రధాన సమస్యగా ఉన్న గంజాయిని 100రోజుల్లో పూర్తిగా అరికట్టే బాధ్యత తీసుకోవాలని లోకేష్ వారికి విజ్ఞప్తి చేశారు. మహిళలకు రక్షణ కల్పించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, ఇతర ముఖ్యమైన అంశాలపై మాత్రమే ఉన్నతాధికారులు పనిచేయాలని నారా లోకేష్ వారికి సూచించారు. తనకోసం అంతమంది సమయాన్ని వృధా చేయాల్సిన అవసరం లేదన్నారు లోకేష్. మొత్తంగా ఈసారి పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి అటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, అలాగే మంత్రి నారా లోకేష్ తమదైన పంథాలో ముందుకు సాగుతున్నారు. ఇక మరోవైపు మంగళగిరి ప్రజల కోసం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు అనూహ్య స్పందన లభిస్తుందని లోకేష్ పేర్కొన్నారు నియోజకవర్గ నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యలను విన్నవించుకుంటున్నారని పేర్కొన్న లోకేష్ మంగళగిరి ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తున్నాను అన్నారు. ప్రతి ఒక్కరి సమస్యను వింటూ వారికి నేనున్నానని భరోసా ఇస్తున్నానని తెలిపారు. అంగన్వాడీలు, ఉపాధ్యాయులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, వారందరి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. విద్యా వైద్య ఖర్చులకు సహాయం అందించాలని పలువురు కోరారని, కొందరు వైసీపీ నేతలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని బలవంతంగా తమ భూములను లాక్కున్నారని ఫిర్యాదులు చేశారన్నారు. అందరి సమస్యలను విన్నానని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని లోకేష్ పేర్కొన్నారు.

# ఏపీలో రేషన్ కార్డు దారులకు శుభవార్త తెలిపిన కూటమి సర్కార్



అమరావతి : అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్..రాష్ట్ర ప్రజలకు వరుసగా గుడ్ న్యూస్ లు అందజేస్తూ మరింత నమ్మకం పెంచుకుంటుంది. ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు. ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీల అమలుపై మొదటగా సంతకాలు చేశారు. ఎన్నికల్లో ప్రకటించినట్లే సీఎం హోదాలో మొదట మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుపై రెండో సంతకం, పింఛను రూ.4 వేలకు పెంచుతూ మూడో సంతకం, స్కిల్ సెన్సెస్, అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై సంతకాలు చేశారు. ఇక బాధ్యతలు చేపట్టిన దగ్గరి నుండి కూడా చంద్రబాబు తన పనిలో నిమగ్నమయ్యారు. ఈరోజు పోలవరం ప్రాజెక్ట్ ను పరిశీలించారు. ఇదే తరుణంలో రేషన్ కార్డు దారులకు శుభవార్త తెలిపారు. తెల్లరేషన్ కార్డుదారులకు బియ్యంతోపాటు పంచదార, కందిపప్పును ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఏడాదిగా కందిపప్పు పంపిణీని నిలిపివేసింది. దీంతో పేదలు బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లడం తో వెంటనే రాష్ట్రస్థాయిలో కందిపప్పును కొనుగోలు చేసి ఎంఎల్ఎస్ పాయింట్లకు పంపారు. ఈనెల 20వ తేదీ నుంచి రేషన్ షాపులకు బియ్యం, కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్లు, పంచదారను సరఫరా చేయాల్సి చేయాలనీ ఆదేశాలు పంపారు. దీంతో పౌరసరఫరాల శాఖ అధికారులు శనివారం ఒంగోలులోని వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్లో దించిన చెక్కర, కందిపప్పు నాణ్యతతోపాటు అక్కడికి వచ్చిన ప్యాకెట్లను తూకం వేసి పరిశీలించారు. వచ్చేనెల 1 నుంచి వీటిని పంపిణీ చేయనున్నారు.

# వయనాడ్‌ను వదులుకున్న రాహుల్: అక్కడ్నుంచే బరిలో ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ సార్వత్రిక ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. లోక్‌సభ స్థానాలు కేరళలోని వయనాడ్, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి ఆయన గెలుపొందారు. వీటిలో ఏ స్థానాన్ని వదులుకుంటారనేది ఇప్పటి వరకు ఉత్కంఠగా సాగింది. తాజాగా, ఈ విషయంలో రాహుల్ నిర్ణయం ప్రకటించారు. వయనాడ్ ఎంపీ సీటును రాహుల్ వదులుకున్నారు. రాయ్‌బరేలీ ఎంపీగా తాను కొనసాగనున్నట్లు రాహుల్ స్పష్టం చేశారు. వయనాడ్ స్థానాన్ని వదులుకోవడానికి ఎంతో మదనపడ్డానని, అక్కడి ప్రజలతో నా బంధం కొనసాగుతుంది అని రాహుల్ స్పష్టం చేశారు. కాగా, వయనాడ్ స్థానం నుంచి ప్రియాంక గాంధీని బరిలోకి దింపాలని నిర్ణయించామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. అయితే, ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేస్తుండటం ప్రియాంక గాంధీకి ఇదే తొలిసారి కావడం గమనార్హం. రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో ఈ స్థానానికి త్వరలోనే ఉపఎన్నికలు జరిగే అవకాశం ఉంది. వయనాడ్‌కు ప్రాతినిధ్యం వహించగలిగినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను, రాహుల్ గాంధీ లేరనే పరిస్థితి కల్పించను' అని ప్రియాంక ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ విషయమై సోమవారం కాంగ్రెస్ ముఖ్యనేతలంతా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నివాసంలో సమావేశమయ్యారు. రాహుల్? గాంధీని పార్లమెంట్?లో ప్రతిపక్ష నేతగా ఎన్నుకోవాలా వద్దా? అనే విషయంపైనా చర్చించినట్లు సమాచారం. అయితే, దీనిపై ఎలాంటి ప్రకటనా రాలేదు. రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ స్థానంలో కొనసాగుతుండటం మంచి విషయమన్నారు కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్. అలాగే ప్రియాంక గాంధీ వయనాడ్ నుంచి పోటీలో దిగుతుండటం స్వాగతించదగినదని వ్యాఖ్యానించారు.

# ఆదాయ పన్ను పరిమితి పెంచుతారా? నిర్మలమ్మ ప్లాన్ ఏంటి?



దిల్లీ: ఈ ఆర్థిక సంవత్సరానికి ఆదాయ పన్ను పరిమితులను కేంద్ర ప్రభుత్వం పెంచుతుందా అనే అంశంపై దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. ఓ అంచనా ప్రకారం.. ఈసారి తక్కువ ఆదాయం వచ్చే వారికి పన్ను మినహాయింపులు పెంచుతారనీ, ఐతే.. సంక్షేమ పథకాల కేటాయింపుల్లో పెంపు పెద్దగా ఉండదని తెలుస్తోంది. శాలరీలు పొందేవారికి ఈ బడ్జెట్ ఎలాంటి గుడ్ న్యూస్ చెబుతుంది అనే దానిపై ఉద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆదాయ పన్ను పరిధిని 5 లక్షలకు పెంచాలని ఉద్యోగులు కోరుతున్నారు. ప్రస్తుతం కొత్త స్లాబ్ ప్రకారం.. రూ.3 లక్షల వరకూ.. టాక్స్ నిల్ ఉంది. ఆ తర్వాత 3 నుంచి 6 లక్షల వరకూ 5 శాతం టాక్స్ ఉంటుంది. ఐతే.. 5 లక్షల వరకూ మినహాయింపు ఇవ్వాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఈ మినహాయింపు ఇస్తే.. కింది నుంచి పై స్థాయి వరకూ మినహాయింపులు పెరుగుతాయి. తద్వారా అన్ని ఆదాయాల వారికీ కొంత ఊరట కలుగుతుంది. దిగువ ఆదాయ వర్గం వారికి ఎక్కువ టాక్స్ మినహాయింపులు ఇస్తే, తద్వారా వారి చేతిలో కొంత ఆదాయం ఉంటుంది. ఆ ఆదాయంతో వారు కొనుగోళ్లు జరుపుతారు. దాంతో వ్యాపారులు, పారిశ్రామిక వర్గాలకు మనీ ఫ్లో ఉంటుంది. తద్వారా పరిశ్రమలు నడవగలవు. ఇలా ఎకానమీలో యాక్టివిటీ పెరుగుతుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ యోచిస్తున్నట్లు తెలిసింది. ఐతే, కొత్త పన్నుల విధానంలో పన్నా రేట్లను కూడా తగ్గించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఆదాయ పన్ను రేట్లను మార్చడం వల్ల దిగువ, మధ్య తరగతి, ఉద్యోగులకు ఊరట లభిస్తుంది. ముఖ్యంగా 15 లక్షలకుపైగా సంపాదిస్తున్న వారికి ఊరట లభించవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం కొత్త పన్నుల స్లాబ్ ప్రకారం 15 లక్షలు లోపు ఆదాయం ఉన్న వారు 20 శాతం దాకా పన్ను చెల్లిస్తున్నారు. ఆదాయం 15 లక్షలు దాటిన వారు మాగ్జిమం 30 శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సంవత్సరానికి 10 లక్షల శాలరీ పొందుతున్న వారిపై పన్ను రేట్లు తగ్గించే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం వివిధ శాఖల అధికారులతో నిర్మలా సీతారామన్ చర్చలు జరుపుతున్నారు. ఎన్నికల్లో సీట్లు తగ్గడంతోపాటూ.. 2047 నాటికి ఇండియా అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలని కేంద్రం టార్గెట్ పెట్టుకుంది. అందువల్ల పన్ను మినహాయింపులు పెరుగుతాయని అంతా ఆశిస్తున్నారు. ముమ్మందు దీనిపై మరింత క్లారిటీ వచ్చే అవకాశాలున్నాయి.

# నారా లోకేష్‌కు కలిసొస్తుందా..!



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సారథ్యంలో రాష్ట్రంలో తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. చంద్రబాబు ఇప్పటికే బాధ్యతలను స్వీకరించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు అయిదు గ్యారంటీలపై సంతకాలు చేశారు. మంత్రులు ఇంకా పూర్తిస్థాయిలో బాధ్యతలను స్వీకరించలేదు. ఇప్పటివరకు ముగ్గురు మాత్రమే సచివాలయంలో అడుగు పెట్టారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి ఛార్జ్ తీసుకున్నారు. ఈ మూడూ కీలకమైన శాఖలు కావడం వల్ల వాటిని పొందిన మంత్రులు ఆలస్యం చేయకుండా బాధ్యతలను స్వీకరించారు. సోమవారం చంద్రబాబు నిర్వహించిన పోలవరం ప్రాజెక్టు సందర్శనలో నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు కూడా. ఈ ప్రాజెక్టు నిర్మాణం, ఇతర అంశాలపై ఆయన పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకుంటోన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా లోకేష్ త్వరలో ఛార్జ్ తీసుకోనున్నారు. వెలగపూడి సచివాలయం ఫోర్త్ ఫ్లోర్‌లో గల ఛాంబర్‌లో ఈ నెల 21వ తేదీన బాధ్యతలను స్వీకరించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఛాంబర్‌లో కొన్ని మార్పులు చేర్పులు చేయాలంటూ ఆయన సూచించినట్లు తెలుస్తోంది. చంద్రబాబు మంత్రివర్గంలో నారా లోకేష్‌కు మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖలు లభించిన విషయం తెలిసిందే. ఐటీ మంత్రిగా పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. 2014- 2019 మధ్యకాలంలో కూడా ఆయన ఈ శాఖను పర్యవేక్షించారు. మొన్నటి ఎన్నికల్లో గుంటూరు జిల్లా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో విజయం సాధించారు నారా లోకేష్. 91 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో తన సమీప ప్రత్యర్థి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మురుగుడు లావణ్యను ఓడించారు. ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన అభ్యర్థి ఆయనే.

# 'నాన్నా, ఒక్కసారి రావా': 9 నెలల క్రితమే అమరుడైన తండ్రి కోసం చిన్నారి వాయిస్ మెసేజ్‌లు



దిల్లీ: దేశసేవలో నిమగ్నమై ఉన్నా.. తమకోసం పరిగెత్తుకొచ్చే తండ్రి ఎందుకు రావడం లేదో ఆ చిన్నారి అర్థం చేసుకోలేకపోతున్నాడు. ఆయన ఇంకా విధుల్లోనే ఉన్నాడని, తాను పిలిస్తే వస్తాడనుకుంటున్నాడు. అందుకే సుమారు 9 నెలల క్రితమే అమరుడైన తన నాన్న కోసం.. వాయిస్ మెసేజ్‌లు పంపిస్తూనే ఉన్నాడు. ఆ చిన్నారికేం తెలుసు.. అవి తండ్రి వరకు చేరవని. తండ్రి కోసం ఆ తనయుడు పడుతోన్న ఆవేదన ప్రతిఒక్కరినీ మెలిపెడుతోంది. ఇంతకీ ఏం జరిగిందంటే..?19వ రాష్ట్రీయ రైఫిల్స్‌కు కర్నల్ మన్‌ప్రీత్‌సింగ్ కమాండింగ్ ఆఫీసర్‌గా పని చేశారు. అనంత్ నాగ్‌లోని కొకెన్‌నాగ్‌కు చెందిన గడోల్ అడవుల్లో ఉగ్రవాదుల్ని మట్టుపెట్టే క్రమంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన గత ఏడాది సెప్టెంబర్ లో చోటుచేసుకుంది. మన్‌ప్రీత్‌కు ఒక కుమారుడు, కుమార్తె. వారి ఎదుటే తండ్రి అంత్యక్రియలు జరిగినా.. ఆయన రాడనే విషయాన్ని వారు ఇంకా అర్థం చేసుకోలేకపోతున్నారు. అందుకే ఆ పసి హృదయాలు తండ్రి కోసం తల్లడిల్లుతున్నాయి. ఏడేళ్ల కుమారుడు కబీర్.. "నాన్నా ఒకసారి ఇంటికి రా.. తర్వాత డ్యూటీకి వెళ్దువు కానీ" అంటూ మన్‌ప్రీత్ వాడిన నంబర్‌కు వాయిస్ మెసేజ్‌లు పంపుతున్నాడు. వీడియో కాల్ చేయమని అడుగుతున్నాడు. వాళ్ల అమ్మకు వినిపించకూడదని గుసగుసలాడుతూ వాటిని పంపిస్తున్నాడట. ఆ పిల్లాడి తపన నెట్టింట్లో వైరల్‌గా మారింది. తన చర్యలు, విధుల ద్వారా అనంత్‌నాగ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో మన్‌ప్రీత్‌సింగ్‌కు మంచిపేరు సంపాదించుకున్నారు. ఆయన అందించిన సహకారాన్ని స్థానికులు ఇప్పటికీ తలుచుకుంటున్నారు. పంజాబ్‌లోని తమ స్వస్థలంలో తన భర్త పిల్లల పేర్లతో రెండు మొక్కలు నాటాడని, అవి పెరిగి పెద్దయిన తర్వాత వాటిని చూడటానికి వెళ్దామని చెప్పాడని భార్య జగ్మీత్ గుర్తుచేసుకున్నారు. కానీ ఇప్పుడు.. అంటూ ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. చివరిసారిగా చేసిన కాల్ గురించి మాట్లాడుతూ.. తాను ఫోన్ చేసినప్పుడు ఉగ్రవాదుల్ని మట్టుపెట్టే ఆపరేషన్‌లో ఉన్నానని చెప్పారన్నారు. అవే చివరి మాటలు అంటూ ఉద్వేగానికి గురయ్యారు. ఇదిలాఉంటే.. సింగ్ అంత్యక్రియల సమయంలో చిన్నారి కబీర్ సైనికుడి దుస్తులు ధరించి తండ్రికి వీడ్కోలు పలికాడు. పక్కనే ఉన్న చెల్లి అన్నను అనుకరించింది. ఆ ఇద్దరికీ అక్కడ ఏం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి. అప్పట్లో ఆ దృశ్యాలను చూసిన ప్రతీఒక్కరి మనసు బరువెక్కింది.

# రంగంలో దిగిన వైఎస్ జగన్



అమరావతి : సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తరువాత.. దేశవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఈవీఎంల యథేచ్ఛగా ట్యాంపరింగ్ చేశారని, వాటిల్లో రికార్డయిన ఫలితాలను తారుమారు చేశారంటూ ప్రతి రోజూ వార్తలు వస్తోన్నాయి. దాదాపుగా 140కి పైగా లోక్‌సభ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా కంటే అధికంగా ఓట్లు పోల్ కావడాన్ని దీనికి నిదర్శనంగా చూపిస్తోన్నారు. సీనియర్ అడ్వొకేట్ ప్రశాంత్ భూషణ్, కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ మాజీ సభ్యుడు ఉండవల్లి అరుణ్ కుమార్.. ఇప్పటికే ఈ అంశంపై గళం విప్పారు. ప్రశాంత్ భూషణ్ ఓ అడుగు ముందుకేసి న్యాయపోరాటానికీ సిద్ధపడుతున్నారు. ప్రత్యేకించి- ఏపీలో వెలువడిన ఫలితాలు రాష్ట్ర ప్రజలను ఆలోచింపజేస్తోన్నాయి. తాము వేసిన ఓట్లు ఏమైపోయాయి? అనేది వారిని ఆందోళనకు గురి చేస్తోంది. ఎందుకంటే- రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలను గెలుచుకుంటామనే ధీమాతో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఈ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితం కావడం దీనికి ప్రధాన కారణం. అనేక నియోజకవర్గాల్లో వేల కొద్దీ ఓట్ల తేడాతో ఓడిపోయారు వైఎస్ఆర్సీపీ అభ్యర్థులు. 120కి పైగా అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు 50 వేలకు పైగా ఓట్లు పోల్ కావడం అసాధ్యం అనే అభిప్రాయ ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. పోలింగ్ ముందు వరకూ ఆ స్థాయిలో వైఎస్ఆర్సీపీపై వ్యతిరేకత లేదని ఆ పార్టీ నాయకులు సైతం తేల్చి చెబుతున్నారు. ఈవీఎంలను హ్యాక్ చేయడం, వాటిని మార్చేయడం లేదా, మానిప్యులేట్ వల్లే ఏపీలో ఫలితాలు తారుమారు అయ్యాయనే వాదనలు లేకపోలేదు. ముంబై నార్త్ వెస్ట్ లోక్‌సభ నియోజకవర్గంలో షిండే వర్గానికి చెందిన శివసేన అభ్యర్థి రవీంద్ర వైకర్ వ్యవహారం సైతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సోషల్ మీడియా జెయింట్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ సైతం ఈవీఓ సంచలన ట్వీట్ చేశారు. ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చునీ తెలిపారు. మనుషుల ద్వారా లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అయినా ఈవీఎంలను హ్యాక్ చేయడం సాధ్యపడుతుందని చెప్పారు. ఎన్నికల్లో ఈవీఎంల వినియోగాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ పరిణామాలపై తాజాగా వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందించారు. ఈవీఎంల పనితీరుపై అనుమానాలను వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఈవీఎంలపై స్పందించడం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. న్యాయం జరగడం మాత్రమే కాదు.. అది జరిగినట్లు కనిపించాల్సిన అవసరం కూడా ఉందని జగన్ వ్యాఖ్యానించారు. అదే విధంగా ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే.. అది బలంగా కనిపించాల్సిందేనని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపుగా ప్రతి అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్యం దేశంలో కూడా ఎన్నికల

# రానున్న 24 గంటల్లో పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు : ఐఎండి హెచ్చరిక



హైదరాబాద్ : నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న నేపథ్యంలో %౫%. దేశంలోని పలు రాష్ట్రాల్లో రానున్న 24 గంటలపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ మంగళవారం హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మహారాష్ట్ర, కర్నాటకల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో నేడు, రేపు మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**తెలంగాణలో తేలికపాటి వర్షాలు** : పశ్చిమ, నైరుతి దిశల నుంచి తెలంగాణ వైపు దూసుకుపోతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు కొన్ని చోట్ల, రేపు కొన్ని చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈరోజు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని చెప్పారు. అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

**ఉష్ణోగ్రతలు** : హైదరాబాద్‌లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం, రాత్రి వేళల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షం, ఈదురు గాలులు (30 నుండి 40 కి.మీ.) వీచే అవకాశం ఉంది. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు వరుసగా 35 డిగ్రీలు, 26 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉంది. ఉపరితల గాలులు పశ్చిమ దిశలో వీచే అవకాశం ఉంది. గాలి వేగం గంటకు 6-8 కి.మీ. నిన్న గరిష్ట ఉష్ణోగ్రత 34.9 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 26.1 డిగ్రీలుగా నమోదైంది. గాలి తేమ 71 శాతంగా నమోదైంది.

**ఉత్తర కోస్తాలో:** ఉత్తర కోస్తాలో ఒకటి రెండు చోట్ల ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒకటి రెండు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో కూడా ఒకటి రెండు ఉరుములతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు

# Second Varanasi-Delhi Vande Bharat Dons White-Blue Livery - Heres Why

NEW DELHI (**ROYAL JOURNALISM**): Just a day before the second Vande Bharat Express train was flagged off by Prime Minister Modi on Varanasi-Delhi route, brochures of the train were circulated by Indian Railways.In these brochures, the train was showcased in the new Saffron-Grey paint scheme. However, during the flag-off a white-blue train was seen in service. As of now, Northern Railway has planned to stick to the white-blue colour scheme. The department revealed that soon these will be converted to Saffron-Grey colours, as they are in manufacturing at ICF."We have plans to convert the present white-blue Vande Bharat into saffron-grey colour in the future because they are in the process of manufacturing at coach factories," a senior Northern Railway official told PTI."Keeping in mind the future scenario, we put a saffron-grey coloured Vande Bharat on our brochures," the official said.Highlighting the train's on-board features, the Northern Railway in a statement said, "The train has superior passenger amenities such as on-board WiFi infotainment, GPS-based passenger information system, plush interiors, bio-vacuum toilets with touch-free conveniences." It also has "diffused LED lighting, charging points beneath every seat, individual touch-based reading lights and concealed roller blinds", it said.It added that the train has a better heat ventilation and air-conditioning system with UV lamps for germ-free air supply. The intelligent air-conditioning system adjusts cooling according to climate conditions and occupancy, the statement said.On Monday, the train's inaugural run from Varanasi to New Delhi started around 2.45 pm. However, its scheduled operations will be from 6 am on all days except Tuesday.The train will reach New Delhi at 2.05 pm and depart for Varanasi at 3 pm. It will reach its destination at 11.05 pm.The first Vande Bharat train between New Delhi and Varanasi starts from Delhi at 6 am and reaches its destination at 2 pm. It departs for New Delhi at 3 pm and reaches there at 11 pm. It runs six days a week except on Thursdays.The Railways launched its first saffron-grey coloured Vande Bharat train on September 24 between Kasaragod and Thiruvananthapuram in Kerala.It was one of the nine Vande Bharat trains that Modi flagged off on September 24 through videoconferencing.Railway Minister Ashwini Vaishnaw in a recent interaction with journalists had also dismissed the notion that there is any politics behind launching orange or saffron-coloured Vande Bharat trains, saying the choice of colours was informed by scientific thought."For human eyes, two colours are supposed to be the most visible - yellow and orange. In Europe, almost 80 per cent of trains have either orange or a combination of yellow and orange," Vaishnaw had said. According to Vaishnaw, there are many other colours, such as silver, which are bright like yellow and orange, but "if we talk about it from the point of view of visibility to the human eye, these two colours are considered to be the best." Vaishnaw had asserted there is no politics behind it and it is a 100 per cent scientific thought.

# Nestle India shares hit all-time high as firm fixes record date for stock split

NEW DELHI (**ROYAL JOURNALISM**): Shares of food and beverages major Nestle India Ltd rose over 4% to hit a record high in early deals on Tuesday after the firm fixed Friday, January 5, 2024 as the record date for determining entitlement of equity shareholders for the purpose of sub-division/split of existing equity shares.The board of the firm had announced the stock split in the ratio of 1:10.This is the first ever stock split for the company. The stock split will bring Nestle India's share price to one tenth of the current price. The sub division of shares will make the scrip more affordable for retail investors and increase liquidity at the cou nter.On October 19, Nestle India announced an interim dividend of Rs 140 during the Q3 earnings of the FMCG firm. The dividend amounting to Rs 1,349.82 crore, was paid on and from November 16. In the current session, the stock rose 4.46% to Rs 25,442.75 on BSE. Market capitalisation of Nestle India climbed to Rs 2.43 lakh crore. Total 7523 shares changed hands amou nting to a turnover of Rs 18.77 crore. The stock hit a 52-week low of Rs 17,888 on March 15, 2023 and a record high of Rs 25,442.75 on December 19 , 2023.In terms of technicals, the relative strength index (RSI) of the stock stands at 48, signaling it's trading neither in the overbought or oversold zone. The stock is trading higher than the 5 day, 10 day, 20 day, 30 day, 50 day, 100 day, 150 day and 200 day moving averag es.The stock has gained 29.12 percent in 2023 and risen 25.76% in a year.The company logged a 37.28 per cent year-on-year (YoY) rise in profit after tax to Rs 908.08 crore in Q3 compared with Rs 661.46 crore in the corresponding quarter last year.Revenue from operations rose 9.45 per cent YoY at Rs 5,03 6.82 crore in Q3 against Rs 4,601.84 crore in the corresponding quarter of last year. Nestle India said domestic sales for the quarter increased 10.3 per cent and was broad based, with prudent pricing supported by mix and volume.

# Riders Stuck For 30 Minutes On 'Expedition Everest' Roller Coaster In US

NEW DELHI (**ROYAL JOURNALISM**): A trip to Disney parks promises a magical adventure, yet occasional unforeseen situations can interrupt the thrill. At times, unfavourable weather or technical glitches play a major role in unruly occurrence.There have been instances in the past, where attractions at Disney World were temporarily closed, leaving guests stranded for hours. Something similar happened recently, as Florida's Animal Kingdom faced a technical problem with the Expedition Everest attraction on December 14th. Visitors found themselves stuck in the ride for nearly 30 minutes. Cast members instructed people to remain calm and seated until the situation was resolved.As per the Disney Food Blog, a cast member claimed a technical delay affected the Expedition Everest roller coaster. The ride, which is the park's tallest roller coaster at 199.5 feet, typically goes to the mountain top and faces an animated Yeti. According to the blog, one coaster car experienced an unexpected stall while climbing the mountain, creating a suspenseful moment for riders. At the same time, another coaster got stuck at the segment where riders began to move backward on the track. The footage of the same was shared on blog's X page.Ever since Disney Food Blog shared the video, the footage has garnered more than 1 Lakh views and numerous comments on X. Social media users felt surprised and shocked at the situation.A user expressed concern about being stuck in a frightening place for someone afraid of heights.Another highlighted the in-



creasing malfunctions of Disney park rides.An individual claimed they dislike this specific segment of the ride.Sharing a personal experience, a person recalled getting stuck on the same ride in October and praised the ride crew's well organized handling of the situation.

**A user appreciated the views despite the inconvenience.**

Disney Food Blog weren't informed about the exact reason for the rides stoppage, instead, reported that the efforts were underway to resolve the issue and restore the ride. According to the information provided by cast members, rides at Disney World can face malfunctions or breakdowns due to various reasons. In such situations, it is advisable for visitors to remain calm. Cast Members are trained to handle these incidents and are likely to provide instructions. In extreme cases, an evacuation procedure might be required.Last month, a man was captured on camera removing his clothes while on a ride. On the other hand, another guest recorded an unusual sight at Magic Kingdom, where an animatronic Snow White appeared to have her arm ripped off by Dopey.

# Egypt's Sisi Sweeps Presidential Polls With 89.6% of Vote, Re-Elected For Third Term

NEW DELHI (**ROYAL JOURNALISM**): Egypt's Abdel Fattah al-Sisi has swept the presidential polls to become President for the third time. Sisi has secured 89.6% votes in the polls, the National Elections Authority said on Monday. The Egyptian president has defeated three candidates running against him.Notably, the presidential election was conducted at a time when Egypt is making efforts to play a crucial role in the truce and hostage talks between Israel and Hamas.Some voters had told news agency Reuters that the "eruption of conflict in Gaza had encouraged them to vote for Sisi, who has long presented himself as a bulwark of stability in a volatile region"Voting in Egypt was held over three days from December 10 to 12. Over 39 million had cast their ballots for Sisi, a former army chief. The country witnessed a turnout of an "unprecedented" 66.8 per cent of voters, said authority head Hazem Badawy.

**Who Is Abdel Fattah al-Sisi?**

Sisi, a former general, has been serving as the president of Egypt since 2014.



He secured the presidency in 2014 and was re-elected in 2018, claiming overwhelming victories with 97% of the vote on both occasions.In 2019, constitutional amendments extended the presidential term from four to six years and granted Sisi the opportunity to pursue a third term.Before retiring as a general in the Egyptian military in 2014, Sisi served as Egypt's deputy prime min ister from 2013 to 2014, as its minister of defense from 2012 to 2013, and as its director of military intelligence from 2010 to 2012. He was promoted to the rank of Field Marshal in January 2014.

# Hotel chef held for molesting woman employee over claims of stealing eggs

NEW DELHI (**ROYAL JOURNALISM**): The Yerawada police have arrested chef of a prominent hotel for allegedly ordering a woman staffer to undress at the hotel kitchen accusing her of stealing eggs.According to the police, the incident took place between November 26 and December 1.The 31-year-old accused has been booked under Sections 354 (assault or criminal force to woman with intent to outrage her modesty), 353 A (obstructing the duty of a public servant with the use of assault and criminal force to stop the public servant from performing his task), 341 (wrongful restrain), 504 (intentionally insult, and thereby gives provocation to any person, intending

or knowing it to be likely that such provocation will cause him to break the public peace, or to commit any other offence) and 506 (criminal intimidation) under the Indian Penal Code.The FIR states that the accused ogled at the woman and told her that she did not come to duty on time

# Not a Single Institute in the Country Among Top 50 in World, Says President Murmu



NEW DELHI (**ROYAL JOURNALISM**): While addressing the 69th annual convocation of IIT Kharagpur, President Droupadi Murmu on Monday said that not even a single institute in the country has been able to secure a place in the top 50 educational institutions of the world and IIT Kharagpur, being the oldest IIT in the country, must work in that direction.She also added that while good ranking is not important, it helps attract top faculty from across the world and increases the reputation of the country, reported Indian Express."It is a matter of concern that not even a single educational institution of such a vast country with the world's oldest knowledge tradition is among the top 50 educational institutions of the world. The race for ranking is not more important than imparting a good education. However, good ranking not only attracts students and good faculty from all over the world but also increases the reputation of the country. Therefore, I would like that IIT Kharagpur, being the oldest IIT in the country, should make efforts in this direction," the President said. President Murmu also said that everyone must get access to technology. It helps lessen the gap in the society and digital payment is a very good example of the same. "I have said before that everyone should have a right to technology. It should be used for the purpose of promoting social justice and equality and not to widen the gap in society. Digital Payment System Technology is the best example of simplifying the lives of common people. Today, even the smallest shopkeepers are using digital payment for very small amounts," the President said.Over 3000 students received degrees during the institute's 69th convocation ceremony. President Murmu congratulated all the students. "I congratulate all the 3,205 students who received degrees today for their bright future. I have found that today about 21 per cent of those receiving degrees are daughters. I give them special congratulations. I believe that greater participation of women in the field of science

# SC Says Even 0.001% Negligence Should Be Thoroughly Dealt With

NEET-UG Results Controversy: The Supreme Court on Tuesday said that even if there is 0.001% negligence on the part of anyone it should be thoroughly dealt with.The top court pulled up the National Testing Agency (NTA) and said that think about the children who have prepared for the examination. The court said this while hearing another petition challenging the NEET UG results. The court issued notice and tagged it along with other pleas to be heard on July 8.On contention of 20,000 students against the retest for 1563 students following a previous Supreme Court order allowing Centre's proposal to cancel grace marks and conduct re-test, the top court said that it will hear them on July 8 and if there is a need it can order another retest for those students."As an agency which is conducting the examination, you must act fair. If there is a mistake, say yes, this is a mistake, and this is the action we are going to take. At least that inspires confidence in your performance," the bench told NTA.A bench of Justice Vikram Nath and Justice SNV Bhatti heard the petitions alleging use of unfair means, malpractices and paper leak in the NEET-UG examinations conducted by the NTA for medical entrance test.At the outset, the counsel appearing for petitioners said that one cannot forget about the labour of many aspirants who appeared in the exams and then there need to be a check on the allegations of use of mobile phones and paper leak.It may be recalled that last week on Thursday the Centre told the Supreme Court that it has decided to cancel the grace marks awarded to1563 NEET-UG 2024 candidates in NEET-UG 2024 results. Centre added that these 1563 students will be given an option to take a re-test or their result will be calculated on marks obtained without grace marks. The Supreme Court accepted this proposal after confirming with petitioners that they do not have any problem with this.The Supreme Court on Thursday also ordered that all petitions alleging paper leak and unfair means to be tagged together and be heard on July 8 and sought NTA's response on issues other than compensatory marks.The court while dictating the order said that it has been told that the NTA committee has decided that the score cards of 1563 students will be cancelled and they will be granted opportunity to give a retest. In case they don't wish to take a retest, their marks will be calculated after deducting grace marks in the examination.Ayushi Patel NEET-UG Result Row: HC Grants NTA 3 Days To Clarify, Seeks 'Original Documents' From Both Parties

The NTA had constituted a committee to re-consider the issue after petitions were filed challenging the award of grace marks.Advocate



Balaji appearing for one of the petitioners told the court that he is satisfied with the cancellation and retest proposal. However, counsel Sai Deepak asked what about those students who did not approach the court but faced delay in the exam centre.Advocate Sai Deepak appearing for Alakh Pandey, the founder of Physics Wallah informed the court that there were 6 examination centers where delay was reported. He pleaded that a window be kept open for those students to apply for retest. Alakh Pandey in his petition claimed that the NTA's decision to award grace marks was "arbitrary". Pandey collected representations from about 20,000 students, showing that 70-80 marks were randomly awarded as grace marks to at least 1,500 students.Notably, the NTA conducted the NEET examination on May 5 across 4,750 centers and was taken by around 24 lakh candidates. Although the results were expected to be declared on June 14, they were announced earlier on June 4, as the evaluation of the answer sheets was completed ahead of schedule. Allegations of a question paper leak and the granting of grace marks to over 1,500 medical aspirants have sparked protests and led to the filing of cases in high courts as well as the Supreme Court.

# Devesh Thakur, MP From Nitish Kumar's JD-U, Stirs Row With Remark

JD-U MP Devesh Chandra Thakur has stirred up a political row with his remarks on the Yadav and Muslim communities in his constituency — Sitamarhi.Thakur, who recently won the Sitamarhi Lok Sabha seat, said he was disappointed over the fact that he didn't receive votes from Muslims and Yadavs, groups that are traditionally aligned with Lalu Prasad Yadav's RJD, and that he would not help them.A video of this has now gone viral. Thakur, a former chairman of the state legislative council, further said that he lost support from communities like the Suris and Kalwars and that there was a shift in the Kushwaha voter base due to ticket distribution by Lalu Prasad's RJD. Citing this, he said that issues of Yadavs and Muslims would take a backseat now. However, he assured respectful treatment to individuals from the communities if approached personally."I have made it clear that Yadavs and Muslims must not expect me to be of any help to them," Thakur stated, recounting a conversation with a Muslim visitor who, he claimed, regretted not supporting him due to his party's BJP affiliation.

RJD, BJP Slam Devesh Chandra's Remark

The comments drew severe backlash from political quarters, including the RJD and even Nitish Kumar's ally BJP. RJD's Bhai Virendra said Thakur's remarks were objectionable. "When you win an election, you represent every individual in your constituency irrespective of his or her community. If you hold up a file because of communal reasons, the matter will be taken to court," he said.RJD's Misa Bharti said: "He won the elections and he will have the opportunity to represent the people of that constituency. If he is making such statements, what message is he trying to put across? It is the 'double-engine government' that PM Narendra Modi harps on and says that there should be 'sabka saath, sabka vikas'. So, why do the [alliance's] MPs make such statements?"BJP's OBC Morcha leader Nikhil Anand, too, slammed Devesh Yadav's statements that marginalised communities and highlighted his party's inclusive approach in Bihar.

Understand Sentiments, Not Language: JDU's Defence



JD(U)'s Neeraj Kumar, however, defended Thakur's remarks, reported news agency PTI. He also said his remarks stemmed from disappointment.Echoing Anand, JD(U) leader Neeraj Kumar said, "Devesh Chandra Thakur is a newly-elected MP from Sitamarhi. The pain he expressed among his workers was on the basis of his work experience. When an individual becomes a public representative, he is works for everyone. So, understand the sentiments, not language. What is important is that such matters should be avoided."

# Rahul Gandhi claims people from Narendra Modi camp 'in touch with us': 'Smallest disturbance can...'

Congress MP Rahul Gandhi has disclosed in an interview that people from the Narendra Modi camp are "in contact" with the INDIA bloc as he asserted that even a minor disturbance may destabalise the National Democratic Alliance (NDA) that has formed a government relying on the regional parties.Claiming "great discontent" within the Modi government, Rahul Gandhi said that Prime Minister Narendra Modi's government will "struggle" to survive.In an interview with Financial Times, Rahul Gandhi said, "The numbers are such that they are very fragile, and the smallest disturbance can drop the government. Basically one ally has to turn the other way." Rahul Gandhi refused to further elaborate on his claims.Securing victory on 293 Lok Sabha seats, the NDA won a third consecutive term at the Centre. However, theBharatiya Janata Party (BJP) lost its majority, forcing it to depend on smaller parties to maintain its position in power. The INDIA coalition, formed to dethrone the BJP, delivered



a surprise by winning 234 seats, positioning Rahul Gandhi at the forefront of Opposition politics.**Rahul Gandhi** said in the Lok Sabha elections 2024, the people of India rejected "hatred" the BJP used to win elections. "The idea that you can spread hatred, you can spread anger and you can reap benefits of that - the Indian people have rejected it in this election. Essentially what has happened is that the basic architecture of BJP - the idea of creating religious hatred - that has collapsed," he said.Meanwhile, Rahul Gandhi has also announced thathe will retain the Rae Bareliseat while his sister, Priyanka, will contest bypolls from Wayanad seat that he's vacating. Rahul Gandhi had won both seats in the Lok Sabha elections but in India, an individual is allowed to represent only one seat in Parliament.If Priyanka Gandhi wins from Wayanad, three members of the Nehru-Gandhi family will be in Parliament - Sonia Gandhi in Rajya Sabha and Rahul Gandhi and Priyanka Gandhi in the Lok Sabha - giving "dynasty" ammunition to the BJP yet again.Priyanka Gandhisaid she will contest the bypolls from Wayanad but her association with Amethi and Rae Bareli will continue."I am very happy to be able to represent Wayanad and I will not let them feel his [Rahul Gandhi's] absence. I will work hard and I will try my best to make everyone happy and be a good representative. I have a very old relationship with Raebareli and Amethi and it cannot be broken," she said.




# కల్కి.. డోస్ పెంచాల్సిందే..



ప్రభాస్ నటించిన కల్కి 2898%ఖాణ% సినిమా మరికొన్ని రోజుల్లో గ్రాండ్ గా విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. కరెక్ట్ గా ఒక వారం గడిస్తే బాక్సాఫీస్ వద్ద అసలైన సందడి కనిపిస్తుంది. ఇండియాలోనే ఇప్పటివరకు ఎవరు చూపించని కథను దర్శకుడు నాగ్ అశ్విన్ తెరపైకి తీసుకురాబోతున్నాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ దాదాపు 600 కోట్ల భారీ బడ్జెట్లో ఈ సినిమాను నిర్మించింది.తప్పకుండా ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది అని వారు ఎంతగానో నమ్మకమైతే పెట్టుకున్నారు. ముఖ్యంగా నిర్మాత అశ్విని దత్ ఈ సినిమా విడుదలకు ముందు చిన్న సినిమా అని విడుదల తర్వాత మాత్రం చాలా పెద్ద సినిమా అవుతుంది అని చెప్పడం చాలా ఆసక్తిగా అనిపించింది. అయితే ప్రమోషన్స్ విషయంలో మేకర్స్ ఎలా ఆలోచిస్తున్నారో తెలియదు కానీ మరి ఇంత స్థాయిలో ప్రమోషన్స్ చేస్తే కరెక్ట్ కాదు అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటివరకు బుజ్జి భైరవ అనే సౌండ్ తప్పించి జనాల్లో పెద్దగా కల్కి గురించే చర్చలు అయితే కనిపించడం లేదు. సినిమాకు సంబంధించిన ఒక పంజాబీ సాంగ్ కూడా విడుదల చేశారు. అయితే అది వచ్చిన వెంటనే బిగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేయలేదు. ఫ్యాన్స్ ఇంకా ఏదో కావాలి అని ఎదురుచూస్తున్నారు. ట్రైలర్ కూడా ఎట్రాక్ట్ చేసింది. అయితే ఎన్ని వీడియోలు సాంగ్స్ విడుదల చేసిన కూడా సినిమాకు సంబంధించిన మేకర్స్ తో పాటు ఆర్టిస్ట్ లు అందరూ కూడా ప్రమోషన్స్ లో పాల్గొంటే ఆ హడావిడి వేరేలా ఉంటుంది. ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమాకు సంబంధించిన అనేక విషయాల గురించి చర్చిస్తే సినిమాను చూడాలి అనే ఆసక్తి మరింత ఎక్కువగా ఉంటుంది.అయితే అంచనాల స్థాయిని ఒక లిమిట్ లో ఉంచాలని అనుకున్నారో ఏమో కానీ మరీ ఇంత తక్కువగా అంటే ఫ్యాన్స్ సంతృప్తి చెందడం లేదు. పాన్ వరల్డ్ ప్రాజెక్టు అనే మాటే కానీ అసలు ఆ రేంజ్ లో అయితే ప్రమోషన్స్ సౌండ్ వినిపించడం లేదు. ముఖ్యంగా నార్త్ లో ఇప్పటివరకు సినిమాకు సంబంధించిన ఒక ప్రెస్ మీట్ కూడా పెట్టింది లేదు. అక్కడ ఎంతో కొంత ప్రత్యేకంగా ఈవెంట్స్ నిర్వహిస్తేనే మొదటిరోజు బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కలెక్షన్స్ రావడానికి ఆస్కారం ఉంటుంది.తమిళం మలయాళం ఇండస్ట్రీలో కూడా స్పెషల్ ప్రెస్ మీట్ నిర్వహించి సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ ఇప్పుడే చేయాలి. కానీ కల్కి టీం మాత్రం సినిమా విడుదలకు ఇంకా తొమ్మిది రోజుల సమయమే ఉన్నప్పటికీ చాలా నెమ్మదిగా వెళుతుంది. అసలు కల్కి రిలీజ్ అవుతున్న హడావిడి మిగతా భాషల్లో పెద్దగా కనిపించడం లేదు. ఈ తరహాలో వెళితే బాక్సాఫీస్ టార్గెట్ ను అందుకోవడం కష్టమవుతుంది..ఇలాంటి మంచి కంటెంట్ ఉన్న సినిమా జనాలకు చాలా దగ్గరగా తీసుకు వెళ్ళాలి. ఫ్యాన్స్ అయితే ప్రమోషన్స్ డోస్ పెంచాల్సిందే అంటున్నారు. మరి చిత్ర యూనిట్ సభ్యులు రాబోయే రోజుల్లో సినిమాలో నటించిన స్టార్స్ తో ఏదైనా స్పెషల్ ఇంటర్వ్యూ ప్లాన్ చేస్తారో లేదో చూడాలి. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్ దీపికా పదుకొనే కమల్ హాసన్ వంటి స్టార్స్ ఉన్నారు. వారితో కూడా ఏదో ఒక ఇంటర్వ్యూ ప్లాన్ చేస్తే సినిమాకు అన్ని భాషల నుంచి మంచి హైప్ క్రియేట్ అయ్యే అవకాశం ఉంటుంది

# హీరో పెళ్లి విషయంలో త్రిష చేసింది కరెక్టేనా?




అందాల నటి త్రిష సెకెండ్ ఇన్నింగ్స్ కూడా దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. పొన్నియన్ సెల్వం తో కంబ్యాక్ అయిన బ్యూటీకిప్పుడు వరుసగా అవకాశాలు వరిస్తున్నాయి. తమిళ్ తో పాటు తెలుగు సినిమాలు జోరుగా చేస్తోంది. వయసు 40 దాటిన అందం అంతకంతకు రెట్టింపు అవుతుందే తప్ప కరిగిపోలేదని యువతలో ఫాలోయింగ్ చూస్తే తెలుస్తుంది. అయితే ఆమె ఇంతవరకూ పెళ్లి చేసుకోకపోవడం కూడా ఎప్పుడూ చర్చగానే కనిపిస్తుంది.వ్యాపార వేత్త వరుణ్ మనియన్ తో నిశ్చితార్థం వరకూ వెళ్లినా వివాహం కాలేదు. అప్పటి నుంచి త్రిష సింగిల్ గానే ఉంటుంది. పెళ్లి అనే టాపిక్ లేకుండా పనిచేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ ఓ హీరో పెళ్లి విషయంలో అడ్డు పడిన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అతడు ఎవరో కాదు నటుడు శ్రీరామ్. ఇతను తెలుగు ప్రేక్షకులకు బాగా సుపరిచితుడు. ఒకరికి ఒకరు సినిమాతో బాగా పాపులర్ అయిన నటుడు.ఆ తర్వాత చాలా సినిమాలు చేసాడు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గానూ పనిచేసాడు. త్రిష తో కలిసి మనసెల్లామ్ అనే సినిమా కూడా చేసాడు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. అప్పటి నుంచి ఇద్దరి మధ్య మంచి స్నేహం కూడా కొనసాగుతుంది. అయితే అదే స్నేహంతో శ్రీరామ్ పెళ్లి ఆపాలని ట్రై చేసిందిట. 2007 లో శ్రీరామ్ వందన అనే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఆ ఆపెళ్లి కుమార్తె త్రిషకి ముందే తెలుసు.దీంతో శ్రీరామ్ సీక్రెట్ లు అన్నీ వందనకు పెళ్లికి ముందే చెప్పేసిందిట. అతడికి ఇంగ్లీష్ రాదు అని, మంచి వాడు కాదని, పెళ్లి చేసుకుంటే జీవితం పోతుందని చెప్పిందిట. కానీ వాటిని పట్టించుకోకుండా వందన శ్రీరామ్ ని పెళ్లి చేసుకుంది. పెళ్లైన తర్వాత ఇదే విషయాలు శ్రీరామ్ ముందు వందన ఉంచిందిట. త్రిష తారసపడిన సమయంలో ఇలా ఎందుకు చెప్పావ్ అని శ్రీరామ్ అడిగితే అంతా ప్రాంక్...మీ ఆవిడ నమ్మేసిందా? నువ్వు నా ఫ్రెండ్ ని పెళ్లి చేసుకుంటున్నావ్ అందుకే అలా చెప్పి ఆట పట్టించానని త్రిష అనేసింది. ఇదే సీరియస్ అయితే సీన్ ఎలా ఉండేదో.

# నానితో సినిమా.. లాభాలే లాభాలు!



ఎలాంటి సినీ బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చిన హీరో నాని.. తనకంటూ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. వరుస సినిమాల్లో నటిస్తూ తనదైన శైలిలో అలరిస్తున్నారు. గత ఏడాది దసరా, హాయ్ నాన్న సినిమాలతో సందడి చేసిన నాని.. ఇప్పుడు మూడు నాలుగు ప్రాజెక్టులను లైన్ లో పెట్టేశారు. ప్రస్తుతం సరిపోదా శనివారం సినిమా చేస్తున్నారు. త్వరలోనే ఆ మూవీతో సందడి చేయనున్నారు.అయితే నాని సినిమా అంటే చాలు.. సినీ ప్రియులు మినిమమ్ హిట్ అని ఫిక్స్ అయిపోతారు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ లో నానికి వేరే లెవెల్ ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. దర్శకుడు ఎవరైనా.. తనలోని టాలెంట్ ను అంతా బయట పెట్టేస్తారు నాని. డైరెక్టర్ సీన్ చెప్పడం లేటు.. నాని జీవించేస్తారనే టాక్ ఉంది. డైరెక్టర్ హీరో అని ఆయనను అంటారు. నాని సినిమాలకు నష్టాలు కూడా రావని చెబుతుంటారు.ఇక టాలీవుడ్ లో మిగతా హీరోలతో పోలిస్తే.. నాని సినిమాలకు థియేట్రికల్ తోపాటు నాన్ థియేట్రికల్ బిజినెస్ లు బాగానే జరుగుతాయి. మేకర్స్ కు మంచి లాభాలు వస్తుంటాయి. ప్రస్తుతం ఇండస్ట్రీలో అన్ని రకాల బిజినెస్ లు పక్కాగా ఉన్న హీరో నాని అనే చెప్పాలి. దీంతో చాలా మంది నిర్మాతలు నానితో సినిమాలు చేయాలని ట్రై చేస్తుంటారు. బడ్జెట్ ను కాస్త కంట్రోల్ లో పెట్టుకుంటే మంచి లాభాలను పొందాలని చూస్తుంటారు.అయితే టాలీవుడ్ ప్రముఖ నిర్మాత ఒకరు.. నానితో సినిమా చేయాలని ఎప్పటి నుంచో ట్రై చేస్తున్నారు. ఇప్పటికే ఆయన నానితో ఓ మూవీ చేయగా.. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ ను రూపొందించేందుకు ప్లాన్ చేస్తున్నారు. అందుకు గాను.. నాని తో కాంటాక్ట్ లోనే ఉన్నారు. రెండు మూడు రోజులకు ఓసారి నానితో డిస్కస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కానీ ఇంకా నాని గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదట. ఇప్పట్లో ఫిక్స్ అయినట్లు కూడా లేదు.ఆయనతోపాటు మరో యంగ్ ప్రొడ్యూసర్ కూడా నానితో మూవీ తీయాలని తహతహలాడుతున్నారు. మరో ఇద్దరు ముగ్గురు కూడా నానితో వర్క్ చేసేందుకు ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది. కానీ నాని.. మాత్రం ఇంకా ఎవరికీ ఛాన్స్ ఇవ్వలేదు. అందరితో మంచి రిలేషన్ మాత్రం మెయింటైన్ చేస్తున్నారు. సినిమాల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. మరి నాని లైనప్ లో ఉన్న వారు కాకుండా.. మిగతా ఎవరితో వర్క్ చేస్తారో చూడాలి.

# గ్లామరస్ కుషిత.. చీరలో బొమ్మలా!



తెలుగమ్మాయి కుషిత కల్లపు.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో క్రేజ్ సంపాదించుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. పలు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించిన ఆ బ్యూటీ.. డ్రగ్స్ కేసుతో ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. పబ్ కు డ్రగ్స్ తీసుకోవడానికి కాదు.. చీజ్ బజ్జీలు తినడానికి వచ్చామని చెప్పడంతో ఒక్కసారిగా వైరల్ అయిపోయింది. బజ్జీల పాపగా తెలుగు రాష్ట్రాల్లో బ్యూటీ పేరు ఆ సమయంలో మార్మోగిపోయింది.ఆ మధ్య సూపర్ స్టార్ మహేష్ బాబు, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ కాంబోలో వచ్చిన గుంటూరు కారంలో నటించినట్లు తెలిపింది. నాలుగు రోజులపాటు షెడ్యూల్ లో కూడా పాల్గొన్నట్లు చెప్పింది. కానీ సినిమాలో కుషిత కల్లపు కనిపించలేదు. ఎడిటింగ్ లో తన సీన్స్ తీసేశారని తర్వాత తెలిపింది. సినిమాల్లో ఇలా అప్పుడప్పుడు అవుతుంటాయని అని ఫీల్ అయ్యి ఊరుకున్నట్లు చెప్పింది. ఎందుకు తీసేశారో రీజన్ మాత్రం తెలియదని అనింది.రీసెంట్ గా బాబు నెం.1 బుల్ షిట్ గయ్ సినిమాతో కుషిత కల్లపు హీరోయిన్ గా పరిచయమైంది. ఇటీవల ఈ సినిమా థియేటర్లో విడులైంది. బిగ్ బాస్ అర్జున్ కళ్యాణ్ హీరోగా నటించిన ఈ చిత్రానికి లక్ష్మణ వర్మ దర్శకత్వం వహించారు. కామెడీ డ్రామాగా రూపొందిన ఈ సినిమాలో కుషిత తన యాక్టింగ్ తో సినీ ప్రియులను మెప్పించింది. ప్రస్తుతం తెలుగులో పలు సినిమాల్లో ఈ బ్యూటీ యాక్ట్ చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే సోషల్ మీడియాలో కుషిత గ్లామర్ షో మాములుగా ఉండదు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తుంటోంది. రకరకాల ఔట్ ఫిట్స్ లో సందడి చేస్తుంటోంది. మోడ్రన్ డెస్సులతో పాటు శారీల్లో ఎక్కువగా మెరుస్తుంటోంది. చీరల్లో కుషిత వేరే లెవల్ లో ఉంటోంది. తన చీరకట్టుకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఆమె శారీల్లో దిగిన పిక్స్.. నెట్టింట ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి చీరలో మెరిసింది బ్యూటీ.ఎల్లో కలర్ శారీలో పిక్స్ దిగి పోస్ట్ చేసింది కుషిత కల్లపు. సింపుల్ గా లవ్ సింబల్ ను క్యాప్షన్ గా ఇచ్చింది. పిక్స్ లో తన గ్లోయింగ్ స్కిన్ తో ఫిదా చేస్తోంది. హెయిర్ లీవ్ చేసి కొంటెగా నవ్వుతూ మాయ చేస్తోంది. ప్రస్తుతం ఆమె నయా ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె చేతికి ఉన్న వాచ్ స్పెషల్ గా ఉంది. ఇక కుషిత ఎవర్ గ్రీన్ బ్యూటీ అంటూ నెటిజన్లు పొగిడేస్తున్నారు. హీరోయిన్ మెటీరియల్ అని కామెంట్లు పెడుతున్నారు.

# 'దిశ' ఘటన పై సినిమా ఇప్పటికైనా సాధ్యమేనా?



శంషాబాద్‌లో 'దిశ' అత్యాచార, హత్య ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా ఎంత సంచలనమైందో తెలిసిందే. ఓ మహిళా డాక్టర్ పై లారీ డ్రైవర్లు..క్లీనర్లు చేసిన దాడిపై దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమైంది. తక్షణమే శిక్షించాలంటూ రాష్ట్రం నినాదాలతో మోగింది. అందుకు తగ్గట్టే అప్పటి తెలంగాణ సర్కార్ వారందర్నీ ఎన్ కౌంటర్ చేసిన ఘటన అంతే సంచలనమైంది. అలాంటి వాళ్లకు ఇలాంటి శిక్షలే పడాలంటూ అంతా సంతోషించారు.అయితే ఇలా ఎన్ కౌంటర్ చేయడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. పోలీస్ బాస్ లు చట్టపరంగా చిక్కుల్లోనూ పడ్డారు. దీనిపై ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు చాలా తతంగమే జరిగింది. ఈ ఘటనపై సంచలనాల రాంగోపాల్ వర్మ సినిమా కూడా తీయాలని ప్రయత్నించారు. నిందింతుల తల్లిదండ్రులని పిలిచి కథకి సంబంధించి కీలకమైన సమాచారం తీసుకున్నారు. దిశ ఎన్ కౌంటర్ టైటిల్ తో సినిమా కూడా ప్రారంభించారు.కొన్ని ప్రచార చిత్రాలు కూడా రిలీజ్ చేసారు. కానీ అప్పటికే కేసుపై న్యాయపరమైన చిక్కులు ఉండటంతో రిలీజ్ సాధ్యపడలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఇదే ఘటనపై తీసేందుకు బాలీవుడ్ దర్శకులు మేఘనా గుల్జార్ సిద్దమయ్యారు. కరీనా కపూర్ ని మెయిన్ లీడ్ కి ఎంపిక చేసినట్లు సమాచారం. అలాగే ఆయుశ్మాన్ ఖురానా ఓ కీలక పాత్రకు తీసుకున్నట్లు వార్తలొస్తున్నాయి. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ఈ కేసు ఇంకా హైకోర్టు విచారణలోనే ఉంది.ఈ పిటిషన్‌పై గత నెలలో విచారణ జరిపిన హైకోర్టు.. పోలీస్ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దం టూ జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి స్టే విధించారు. దీంతో ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న పోలీసులకు కాస్త ఊరట లభించింది. మరి ఇలాంటి తరుణంలో సినిమా పట్టాలెక్కడం సాధ్యమవుతందా? అన్నది చూడాలి.

# ఎక్స్ ఫోటోలపై జాన్వీ కపూర్ ఏమందంటే?



సెలబ్రిటీల పేరుతో సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలెన్నో. అందులోనూ హీరోయిన్ల గురించైతే పీక్స్ లో ప్రచారం జరుగుతుంటుంది. ఇన్ స్టా, ఫేస్ బుక్, ట్విటర్ వంటి మాధ్యమాల ద్వారా ఫేక్ ఫోటోలతో రకరకాల ప్రచారాలు జరుగుతుంటాయి. తాజాగా అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ కూడా అలాంటి వాటిని ఎదుర్కోక తప్పలేదు. జాన్వీ సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్ గా ఉంటుంది.సినిమా వివేషాలతో పాటు వ్యక్తిగత విషయాలు ఎన్నో పంచుకుంటుంది. తనకు సంబంధించిన రకరకాల ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ ఉంటుంది. అయితే ఈ బ్యూటీకి ఊహించని షాక్ తగిలింది. జాన్వీ కపూర్ పేరుతో తన ఎక్స్ ఖాతాలో కొన్ని అశ్లీల చిత్రాలు పోస్ట్ అయ్యాయి. అవి నెట్టింట అంతే వైరల్ అయ్యాయి. వాటిని చూసి అభిమానులు ఇవేం ఫోటోలంటూ షాక్ అయ్యారు. అయితే ఈ విషయాన్ని జాన్వీటీమ్ వెంటనే పసిగట్టింది.తాజాగా ఆ ఫోటోలపై క్లారిటీ ఇచ్చింది. అసలు ఆ ఎక్స్ ఖాతా జాన్వీదే కాదని ఖండించింది. దయచేసి ఇలాంటి ఫేక్ అకౌంట్లను ఫాలో అవ్వకండి. వీటిలో పోస్ట్ చేసే సమాచారాన్ని నమ్మొద్దుఅని తెలిపింది. అలాగే సోషల్ మీడియాలో ఉండే నకిలీ ఖాతాల పట్ల అభిమానులంతా అప్రమత్తంగా ఉండాలని జాన్వీకపూర్ ప్రతినిధి సూచించారు. అలాంటివి ఏవైన నెట్టింట కనిపిస్తే వెంటనే తన టీమ్ ని సంప్రదించి క్లారిటీ తీసుకోవాల్సిందిగా కోరారు. దీంతో జాన్వీ కపూర్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.ప్రస్తుతం జాన్వీ కపూర్ వరుస షూటింగ్ లతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన దేవరలో నటిస్తుంది. అలాగే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో మరో సినిమా చేస్తుంది. ఈ రెండు గాక మరిన్ని తెలుగు ఆఫర్లు అమ్మడి ముందు క్యూ కడుతున్నాయి. కానీ సొగసరి హీరోల ఇమేజ్ని బేస్ చేసుకుని కమిట్ అవుతుంది. అలాగే బాలీవుడ్ లోనూ కొన్ని సినిమాలు చేస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com